

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు


**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2373.7** కి.మీ.

8-8-2023 నడిచిన దూరం: **19.6** కి.మీ.

**Voice of the leader**

దళిత ద్రోహి జగన్‌ని వచ్చే ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలి. దళితులపై వైసీపీ ప్రభుత్వం అనేక దాడులకు తెగబడుతోంది. దళిత డ్రైవర్‌ని హత్యచేయించిన ఎమ్మెల్సీ అనంతబాబుని పక్కన పెట్టుకుని సీఎం జగన్ తిరుగుతున్నారు. శిరోముండనం బాధితుడు ప్రసాద్‌కు టీడీపీ అండగా ఉంటుంది. ప్రజలను రెచ్చగొడితే మళ్లీ కోలుకోలేని విధంగా రాజకీయ సమాధి చేసి భూస్థాపితం చేస్తారనే విషయాన్ని వైసీపీ నేతలు తెలుసుకోవాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రైతాంగానికి శాపంగా మారిన జగన్‌రెడ్డి

- జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను ధ్వంసం చేసిన ముఖ్యమంత్రిపై చంద్రబాబు ధ్వజం
- 16 లక్షల ఎకరాలకు నీటి సరఫరాకు జగన్ గండి
- జిల్లాకు చెందిన 9 ప్రాజెక్టుల మొత్తం ఖర్చు రూ.7,605 కోట్లు
- గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,860 కోట్లు
- ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.211 కోట్లు
- ఇదేనా జిల్లా పట్ల జగన్ ప్రేమ?
- జిల్లాకి ఇవ్వటానికి నిధులు లేవట.. మంత్రికి మాత్రం రూ.8,000 కోట్ల పనులు
- నేరాల్లో పోలీసులను భాగస్వామ్యులను చేస్తున్న ముఖ్యమంత్రి
- మీరు ఎంత తెగిస్తే.. మేమంత రెచ్చిపోవాల్సి ఉంటుంది




నవ్యాంధ్రలో వ్యవసాయ రంగ పురోగతికి ఎంతో ప్రధానమైన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి నిర్లక్ష్యంతో విధ్వంసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై తెదేపా జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాకి ముఖ్యమంత్రి చేసిన అన్యా యాన్ని చంద్రబాబు నిన్న వివరించారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో మొత్తం 16 లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరా, ఆయకట్టు స్థిరీకరణకు నిర్మాణం లో ఉన్న 9 ప్రాజెక్టులకు సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం కనబరచిన అత్యుత ను, చిత్తశుద్ధిని వివరిస్తూ.. వాటి పట్ల జగన్‌రెడ్డి అలక్ష్యంతో నిర్వీర్యం చేసిన వైనా న్ని చంద్రబాబు ఎండగట్టారు. ప్రాజెక్టుల వారీగా నాటి, నేటి పరిస్థితులను అంకెలు, ఆధారాలతో ఆయన వివరించారు:

**పురుషోత్తమ పట్నం లిఫ్ట్ ఇరిగేషన్**

ఇది పూర్తయ్యేలోపు అటు కృష్ణాడెల్టాకు నీరు అందించడానికి పట్టిసీమ నిర్మించాం. ఇటువైపు పురుషోత్తమపట్నం లిఫ్ట్ ఏర్పాటు చేశాం. ఈ ప్రాజెక్ట్ మొత్తం ఆయకట్టు 1,35,000 ఎకరాలు. అనకాపల్లి, నర్సీ పట్నం, చోడవరం ప్రాంతాల్లో 67,614 ఎకరాలస్థిరీకరణకు అవకాశముంది. పురు షోత్తమపట్నం నుంచి స్టేజ్-1 పనుల్లో భాగంగా పోలవరం కాలువకు 10 పంపు లతో 350క్యూసెక్కులు తరలించడం, స్టేజ్-2లో పోలవరం కెనాల్ నుంచి ఏలేరు రిజర్వాయర్‌కు 8పంపులతో 175 క్యూ సెక్కుల నీరు తరలింపు. 10-01-2017 లో పనులు ప్రారంభించి, 31-07-2018 లో పూర్తిచేశాం. ప్రాజెక్ట్ అంచనా వ్యయం, రూ.1835 కోట్లు అయితే, రూ.1578 కోట్లు ఖర్చుపెట్టాం. ఈ ప్రభుత్వం వచ్చాక రూ.13కోట్లు ఖర్చుపెట్టింది.

- మిగతా 2లో..

**గోదావరి డెల్టా ఆధునికీకరణ**

మొత్తం ఆయకట్టు 10.13లక్షల ఎకరాలు. తూర్పుగోదావరిలో 4.79 లక్షల ఎకరాలు. చివరి భూములకు నీరివ్వడానికే ప్రాధాన్యత ఇచ్చాం. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.3,361 కోట్లు. టీడీపీ హయాంలో రూ.813 కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ వచ్చాక రూ.123కోట్లు ఖర్చు పెట్టింది. నాలు గేళ్లలో 6శాతం పనులు పూర్తిచేయలేక మొత్తం ప్రాజెక్ట్‌ని గాలికి వదిలేశారు.

# దొంగోడి ఇంట్లో దొంగల స్వైర విహారం!



- 420 ముఖ్యమంత్రి చుట్టూ 420లే ఉంటారు
- పనికిమాలినోడు సీఎం కావడంవల్లే ఈ విపరిణామాలు
- రాళ్లేస్తే బెదిరిపోయే వాళ్లం కాదు
- మందుబాబుల రక్తం తాగుతున్న రక్తపిపాసి జగన్
- గుంటూరు జిల్లా వైసిపి నాయకులు 840లు
- నా తల్లిని అవమానించిన ఏ ఒక్కడినీ వదిలిపెట్టను
- గురజాలను మాఫియాకు అడ్డాగా మార్చిన మహేష్
- పిడుగురాళ్ల బహిరంగసభలో యువనేత నారా లోకేష్

6

## అవిశ్వాసాల పర్వం-27లో ఒకటే హిట్

- లోక్ సభలో నిర్ణయించబడ్డ అవిశ్వాస తీర్మానాలు - 27
- పడిపోయిన ప్రభుత్వాలు - 1
- తీర్మానానికి అనుకూలంగా పడ్డ అత్యధిక ఓట్లు - 251
- తీర్మానానికి వ్యతిరేకంగా పడ్డ అత్యధిక ఓట్లు - 347
- ఓడిన ప్రతిపక్ష, అధికార పక్షాల మధ్య అత్యల్ప తేడా - 14
- అత్యధిక అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్న ప్రధాని - ఇందిరాగాంధి (15)
- అత్యధిక అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించింది - జ్యోతిర్మయిబసు (4)

8

**లోపలి పేజీల్లో..**


పోలవరం ఇక నావల్ల కాదు.. చివరకు చేతులెత్తేసిన జగన్‌రెడ్డి 2

వైసీపీని బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రానికి మోక్షం 4

చెత్త పనులు చేస్తే చితక్కొడతాం 4

మహాశక్తి చైతన్యరథాన్ని ప్రారంభించిన అచ్చెన్న 8

వివేకా హత్య కేసులో విచారణ సంస్థలకు స్వేచ్ఛ కల్పించాలి 8

హద్దుమీరి మాట్లాడితే జరిగేది పల్నాటి యుద్ధమే 9

## పోలవరం ఇక నావల్ల కాదు..

# చివరకు చేతులెత్తేసిన జగన్‌రెడ్డి

- రాష్ట్ర జీవనాడి విధ్వంసం కేస్ స్టడీ అన్న చంద్రబాబు
- నాడు ప్రశంసలు.. నేడు జగన్‌కు అక్షింతలు
- ముఖ్యమంత్రి 13 వైఫల్యాలను ఎత్తిచూపిన నిపుణులు



నవ్యాంధ్ర జీవనాడి.. తన జీవన స్వప్నం అయిన పోలవరం ప్రాజెక్టు విధ్వంసంపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తన అవేదన, అగ్రహం వ్యక్తంచేశారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులను సందర్శిస్తున్న ఆయన నిన్న రాజమహేంద్రవరంలో పోలవరాన్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేసిన విధానాన్ని వివరించారు.

రాష్ట్రంలో ఉన్న 5 ప్రధాన నదులు.. గోదావరి, కృష్ణ, పెన్నా, వంశధార, నాగావళిల తోపాటు మొత్తం 69నదులను అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనుకున్న తన అశయాన్ని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నాశనం చేశారని.. ఈ అనుసంధానా నికి కీలకమైన పోలవరం ప్రాజెక్టుని విధ్వంసం చేసి రాష్ట్ర ప్రజల దృష్టిలో దోషిగా నిలిచాదని చంద్రబాబు అన్నారు.

ఉత్తరాంధ్రలో నాగావళి, వంశధార నదులను హీరా బ్యారేజ్ ద్వారా కలిపాము.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయితే గోదావరి నీరు అక్కడికి తరలిం చవచ్చు.. అలానే శ్రీకాకుళంపైన కురిసే వర్షపు నీటిని రాజమహేంద్రవరానికి తర లించవచ్చు.. రాజమండ్రి నుంచి సము ద్రంలోకి పోయే నీటిని రాయలసీమకు తరలించవచ్చు.. అలా చేసి రిజర్వాయర్లు, చెరువులు నిండితే ఎలాంటి వర్షాభావ పరిస్థితులనైనా ఎదుర్కొనవచ్చని చంద్ర బాబు వివరించారు. జగన్‌రెడ్డి నిర్వాకంతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం తగ్గితే.. తెలంగాణలో పెరిగింది.. ధాన్యం ఉత్పత్తిలో మన రాష్ట్రం కంటే తెలంగాణ 90 లక్షల మెట్రిక్ టన్నుల అధి క ఉత్పత్తితో ముందంజలో ఉందని ఆయన తెలిపారు.

### నాడు ప్రశంసలు.. నేడు అక్షింతలు

నేటి పోలవరాన్ని చూసి చాలా బాధ పడ్డాను. దాన్ని జగన్ నాశనం చేసిన వైనం ఒక కేసుస్టడీగా మారిందని.. ఒక దుర్మా ర్గుడి చేతికి అధికారం ఇస్తే ఎంత నాశనం చేయగలడో ప్రజలకు తెలిసి వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వేగంగా పనులు చేసి నాడు తెదేపా ప్రభుత్వం పలువురి ప్రశంసలు పొందితే.. నేడు జగన్ కు అక్షింతలు పడుతన్నాయని అయినా.. ఆయన నిద్ర మేల్కొనటంలేదని చంద్రబా బు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరంపై నాడు, నేడు జరిగిన వ్యయంలోని భారీ అంతరాన్ని వివరించి జగన్‌రెడ్డి నిర్లక్ష్యాన్ని ఆయన ఎండగట్టారు.

పోలవరం ప్రాజెక్టు తీవ్రంగా ఆలస్యం కావటానికి 13జగన్ వైఫల్యాలు కారణమని హైద రాబాద్‌లోని ఐఐటీ నివేదిక ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు.

మా హయాంలో చేసిన ఖర్చుకు బదులుగా కేంద్రం ఇచ్చి న నిధులను జగన్‌రెడ్డి పోలవరం నిర్మాణానికి సక్రమంగా వినియోగించ కుండా కేవలం కాంట్రాక్టు సంస్థలకు దోచిపెట్టారని.. ముంపుకు గురయ్యేవారిని ఏమాత్రం పట్టిం చుకోవటంలేదని ఆగ్ర హం వ్యక్తం చేశారు.

**పోలవరం ఇక నా వల్ల కాదన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి**

పోలవరాన్ని పూర్తిచేస్తానని ఇప్పటీ దాక 4 గడువులు పెట్టి ఏమాత్రం ముందుకు సాగలేక.. ఇక నావల్ల కాదు కేంద్రమే చూసు కోవాలని జగన్‌రెడ్డి చివరకు చేతు లెత్తేశాడని చంద్రదబాబు దుయ్యబట్టారు.

పోలవరం నిర్మాణానికి కేంద్రమే నిధు లిస్తుంది.. మనం చేయవలసిందల్లా ఎటువంటి తప్పులు చేయకుండా కేంద్ర ఏజెన్సీల సూచనల మేరకు ప్రాజెక్టు నిర్మిం చడమే. అయితే.. నేను ప్రధానమంత్రికి అన్నీ వివరించాను.. నిర్వాసితులకు బటన్ నొక్కి ఆయన్నే డబ్బులు ఇవ్వమన్నాను.. కేంద్రం ఎప్పుడు నిధులిస్తే అప్పుడే మీరు తీసుకోండి.. నేను చేయగలిగిందేమీ లేదు.. ఎందుకంటే కేంద్ర కేబినెట్ నేను చెప్పినట్లు నడవదు.. ఇక నా వల్ల కాదు అని ముఖ్యమంత్రి చేతులెత్తేశాడని చంద్రబాబు ఎద్దేవ చేశారు. జూన్ 2020కి పూర్తికావాల్సిన పోలవరం 2025కి పూర్తవ్వచ్చునేమో అని జగన్ రెడ్డి అన్నారని అది ఆయన వైఫల్యాలకు, విధ్వంసానికి ప్రత్యక్ష సాక్ష్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రైతాంగానికి శాపంగా మారిన జగన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఇది మొత్తం పూర్తయి ఏలేరులో 23 టీఎంసీలు నిల్వ చేయగలిగితే, దానికింద ఉన్న ఆయకట్టు తోపాటు, విశాఖపట్నం జిల్లాకు నీళ్లు పారేవి.

### ఏలేరు డెల్టా ఆధునికీకరణ

మొత్తం ఆయకట్టు 53,017ఎకరాలు, మొత్తంప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.295. 83కోట్లు. టీడీపీహయాంలో రూ.46కోట్లు ఖర్చుపెట్టాం. ఈ ప్రభుత్వంలో కేవలం రూ.12కోట్లు మాత్రమే పెట్టారు. పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి.

### గోదావరి ఫ్లడ్ బ్యాంక్స్

మొత్తం ప్రాజెక్ట్ అంచనా రూ.851.94 కోట్లు. టీడీపీ హయాంలో రూ.236 కోట్లు ఖర్చు పెట్టాం. ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో రూ.7కోట్లుకూడా ఖర్చు పెట్టలేదు. గోదావరి ఫ్లడ్ బ్యాంకుల పటిష్టానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇవి పటిష్టం చేయకపోతే,మొత్తం తూర్పు గోదావరి జిల్లాకే ప్రమాదం. గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌లో రూ.కోటి వ్యయంతో గేట్లుపెట్టలేక పోయారు వీళ్లు. అలాంటి ప్రభుత్వం మూడు రాజధానులు కడుతుందా? అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుక పోయి 70 మంది వరకు చనిపోతే, వీళ్లు ఏమీ పట్టించుకోలేదు.

### తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం

మొత్తం ఆయకట్టు 1.85లక్షల ఎకరాలు. ఈ ప్రాజెక్ట్‌తో సాగునీటితో పాటు, 18 మండలాలకు తాగునీరు అందుతుంది. మొత్తం అంచనావ్యయం రూ.674.52 కోట్లు. 2003లో టీడీపీ ప్రభుత్వమే శంకుస్థాపన చేసింది. మరలా టీడీపీ హయాంలో 2018లో ప్రారంభించి, రూ.144కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ వచ్చాక రూ.54 కోట్లు ఖర్చుపెట్టింది. అదికూడా కేవలం మెయింటినెన్స్ కోసమే.

### ముసురుమిల్లి రిజర్వాయర్

మొత్తం అయకట్టు 22,316 ఎకరాలు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.207 కోట్లు. ఈరిజర్వాయర్ ద్వారా 22,316 ఎకరాలకు సాగునీరు అందితే, అందులో 10,543 ఎకరాలు అచ్చంగా గిరిజన భూ ములే. 23 గ్రామాలకు తాగునీరు అందు తుంది. టీడీపీ హయాంలో రూ.6 కోట్లు ఖర్చుపెట్టాం. ఈ ప్రభుత్వం వచ్చాక కేవ లం రూ.27లక్షలు మాత్రమేపెట్టారు. చివరకు రిజర్వాయర్ మెయింటినెన్స్ కూడా నిలిపేశారు.





### వెంకట నగరం లిఫ్ట్

మొత్తం అయకట్టు 34వేలఎకరాలు. 3లిఫ్టులతో గోదావరి నీటితో ప్రస్తుతం ఉన్న పంపింగ్ స్కీమ్ పునరుద్ధరించవచ్చు. దాంతో 4,250 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించవచ్చు. 29,750 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మొత్తం అంచనా వ్యయం రూ.124.18కోట్లు. టీడీపీ హయాంలో రూ.11.91కోట్లు ఖర్చు పెట్టాం. వీళ్లు వచ్చాక రూపాయిపెట్టలేదు.

### భూపతిపాలెం రిజర్వాయర్

మొత్తం అయకట్టు 11,526 ఎకరాలు.ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.187.91 కోట్లు. టీడీపీ హయాంలో రూ.7.60కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.కోటి 24 లక్షలు పెట్టింది. ప్రస్తుతం మెయింటినెన్స్ కూడా జరగడం లేదు. ఈరిజర్వాయర్ ద్వారా రంపచోడవరం, గంగవరం మండలాల్లోని 32 గ్రామాల్లోని 11,526 ఎకరాల గిరిజన అయకట్టుకు నీరు అందుతుంది. గిరిజన గ్రామాలకు తాగునీరు అందించవచ్చు.

### చాగల్నాడు ఎత్తిపోతల పథకం

మొత్తం ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.70కోట్లు. 1997లో తెలుగుదేశం ప్రభుత్వంలో శంఖుస్థాపన చేశాం. 2003లో నిర్మాణపనులు ప్రారంభించాం. 2.85 టీఎంసీల నీటితో 22వేల ఎకరాలకు నీళ్లు అందించవచ్చు. దాంతో 35 గ్రామాలకు లబ్ధి కలుగుతుంది. అప్పట్లో ప్రాజెక్ట్ పూర్తయినా, 2014లో టీడీపీప్రభుత్వం వచ్చాక రూ.17కోట్లు ఖర్చుపెట్టి చిన్నచిన్న పనులు పూర్తిచేశాం. వైసీపీ వచ్చాక ప్రాజెక్ట్ నిర్వహణనే పట్టించుకోకుండా వదిలేసింది.

జిల్లా ప్రాజెక్టులకు నిధులు లేవట.. మంత్ర పెద్దిరెడ్డికి మాత్రం రూ.8,000 కోట్ల పనులు

చిన్నప్రాజెక్టులు అయినా నిర్వహణ సక్రమంగా ఉండాలి.తూర్పుగోదావరి జిల్లాలో చిన్నచిన్ని ప్రాజెక్టుల నిర్వహణకు రూ.10 కోట్లు, రూ.20కోట్లు ఇవ్వడానికి ఈప్రభుత్వం వద్ద డబ్బులేదు.అదే చిత్తూరు జిల్లాలో అవసరం లేకపోయినా అక్కడి మంత్రికి రూ.8వేలకోట్ల టెండర్లు కట్టబెట్టారు. రైతుల్ని బెదిరించి వాళ్లకు పరిహారం ఇవ్వకుండా వాళ్లభూముల్లో పైపులు వేశారు. అవులపల్లి రిజర్వాయర్ పేరుతో ఇష్టమొచ్చినట్టు నిర్మాణంచేస్తే, దానిపై ఎన్జీటీ రూ.100కోట్ల జరిమానా వేసింది. దానిపై మేం ప్రశ్నిస్తే, దాడులకు తెగ బడ్డారు. 172 మంది టీడీపీ కార్యకర్తలు, నేతలపై అక్రమకేసులు పెట్టారు. మీ అవి నీతిని ప్రశ్నిస్తే అరాచకాలు చేస్తారా? మీరు ఎంతతెగిస్తే, మేంఅంత రెట్టించి పోరాడ తామని తెలుసుకోండి. ఈ ప్రాజెక్టులతో పాటు పోలవరం పూర్తిచేసి, చిన్నచిన్న లిఫ్టులు ఏర్పాటు చేస్తే తూర్పు గోదావరి జిల్లా మొత్తానికి నీళ్లు అందించవచ్చు. అంతా బాగుంటే భవిష్యత్‌లో హైడ్రోజన్ కూడా ఈజిల్లాలో ఉత్పత్తిచేయవచ్చు. దాని వల్ల విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలకు చౌకధరకే కరెంట్ అందించవచ్చు. 2014 -19లో మేం విద్యుత్ ఛార్జీలే పెంచలేదు.. ఈ ముఖ్యమంత్రి వచ్చాక నాలు గేళ్లలో 8సార్లు పెంచాడు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి, నాణ్యమైన విద్యు త్‌ను తక్కువ ధరకు అందించింది తెలుగు దేశం ప్రభుత్వమే. నూతన విద్యుత్ పాలసీ అమలుచేస్తే, భవిష్యత్‌లో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలే లేకుండా చేయవచ్చు. దాని గురించే ఆలోచిస్తున్నాం. పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుంది అంటే, ఎన్నిసార్లు ఎన్ని తేదీలు మార్చారో... ఇలాంటి నాయకత్వం ఉండటం నిజంగా మన దురదృష్టం..మనఖర్మ అని చంద్రబాబు అవేదన వ్యక్తం చేశారు.

### పోలీసుల్ని నేరాల్లో భాగస్తుల్ని చేస్తున్నారు

నేను వస్తుంటే దారిలో కనిపించే టీడీపీ నేతలు, కార్యకర్తల్ని అరెస్ట్ చేస్తున్నారు. పోలీసుల్ని వీళ్లు చేసేనేరాలు, తప్పుల్లో భాగస్వాముల్ని చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ రాయలసీమ తరహా నేరపూరిత స్వభావమే. నేరాలు ఘోరాలు వాళ్లు చేస్తూ, వాటిలో పోలీసుల్ని ఇన్‌వాల్వ్ చేసి, వారిద్వారా బయటకు వచ్చే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. అయినా లెక్కచేయం. నా ధృఢ సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరు, రాష్ట్రాన్ని కాపాడుకోవడమే నాలక్ష్యం." అని చంద్రబాబు నాయుడు అన్నారు.



చైతన్యరథం

# వైసీపీని బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రానికి మోక్షం

- వైసీపీ పాలనలో 5 లక్షల ఎకరాల్లో ఆయకట్టు తగ్గింది
- మేం వచ్చాక రైతుల సమస్యలు పరిష్కరిస్తాం
- పురుషోత్తపట్నంను ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చవచ్చు
- మీ పిల్లల భవిష్యత్తు నా బాధ్యత
- 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా
- పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం తొలిదశ పనులు పరిశీలించిన టీడీపీ అధినేత చంద్రబాబు
- ప్రాజెక్టు వద్ద ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్



అమరావతి/పురుషోత్తపట్నం (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం తొలిదశ పనులను మంగళశారం పరిశీలించారు. రాజ మహేంద్రవరం నుంచి పురుషోత్తపట్నం వరకు 4 గంటల పాటు చంద్రబాబు ప్రయాణం దాదాపు 35 కిలోమీటర్లు సాగింది. పూర్తిగా దెబ్బతిన్న రహదారిపై తీవ్ర ఇబ్బందులు పడుతూ పర్యటన సాగించారు. రాజా నగరం నియోజక వర్గంలో ప్రతీ గ్రామంలో అధినేత చంద్ర బాబుకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం గురించి జలవనరులశాఖ అధికారులు చంద్రబాబుకు వివరించారు. పంపు హౌస్‌లను పరిశీలించిన ఆయన... ప్రాజె క్టు వద్ద ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసి రారు. అనంతరం జరిగిన సభలో చంద్ర బాబు మాట్లాడుతూ... మూర?త్వంతో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ధ్వజ మెత్తారు. నేను కట్టానని పురుషోత్తమ పట్నం ప్రాజెక్ట్‌ని గాలికి వదిలేశాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పురుషోత్తమపట్నం ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామని, నేను వచ్చిన వెంటనే వడ్డీతో సహా మీరుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. పురుషోత్తమపట్నానికి అటువైపు పట్టిసీమ ఉందని, పోలవరం ప్రధాన కుడి కాలువపై నిర్మించిన పట్టిసీమతో కృష్ణాడెల్టాకు గోదావరి నీళ్లు అందించామన్నారు. శ్రీశైలంలో నిల్వచేసిన మిగులు కృష్ణాజలాలను రాయలసీమకు తరలించామని, పురుషోత్తమపట్నం లిఫ్ట్ ద్వారా ఏలేరుకు నీటిని తరలించి, అ నీటిని విశాఖపట్నానికి తరలించాలని ఆలోచించామన్నారు. పురుషోత్తమపట్నం ప్రాజెక్ట్ ద్వారా 2లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలని ఆలోచించామని, ఆనాడు భూములిచ్చిన వారికి న్యాయం చేశానని చంద్రబాబు తెలిపారు. అప్పుడు నేను ఇచ్చిన పరిహారం చాలదని, అంత ఇస్తాను.. ఇంత ఇస్తాను అనిచెప్పి, రైతుల్ని రెచ్చగొట్టిన పెద్దమనిషి ముఖ్యమంత్రి అయ్యాక పరిహారం ఎందుకు ఇవ్వడంలేద న్నారు. పోలవరం నిర్వాసితుల్ని కూడా ఇదేమాదిరి మోసగించాడని, ఇదీ అతని విశ్వసనీయత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలకోరు, కరుడుగట్టిన నేరస్తుడు, మూరు?డు, సైకో అందరి జీవితాలు నాశనం చేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### రోడ్లు బాగు చేయలేని జగన్... మీ భవిష్యత్తు కాపాడతాడా?

రాజమహేంద్రవరం నుంచి పురుషోత్త మపట్నం వచ్చాను. ఈ రోడ్లపై వచ్చేసరికి నా నడుం విరిగిపోయింది. రోడ్లు బాగు చేయలేని ఈ ముఖ్యమంత్రి,రాష్ట్రాన్ని బాగు చేసి, మీ భవిష్యత్ కాపాడతాడా? ఇతని మాటలు కోటలు దాటతాయి.. చేతలు మాత్రం గడపకూడా దాటవు. పురుషోత్తమ పట్నం బంగారం లాంటి ప్రాజెక్ట్. అది చేసుకున్న పాపం ఏమిటంటే నేను కట్టడం, అందుకే దాన్ని ఈ ముఖ్య మంత్రి గాలికి వదిలేశాడు.ఇతను ఎంతమూరు?డు అంటే నేనుకట్టాను కాబట్టి, దాన్ని వాడ కూడదు. పురుషోత్తమపట్నం ప్రాజెక్ట్‌ను కూడా ప్రజా వేదిక మాదిరే కూల్చేసేవాడు. ఆ పనిచేస్తే మీరు ఊరుకోరని ఆగాడు. ప్రాజెక్ట్ మిషన్లు ఆన్ చేస్తే నేరుగా పొలాలకు నీళ్లు వెళతాయి. అదికూడా చేయడానికి ఈ మూరు?డికి ఇష్టం లేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే పురుషోత్తమపట్నాన్ని ఒక టూరిజం హబ్‌గా మారుస్తాం. ఇక్కడ కొత్తగా రోడ్లువేసి రూపురేఖలు మారుస్తాను. ఈ దుర్మార్గుడు వచ్చాక మన రాష్ట్రంలో ఆయకట్టు సాగు తగ్గింది. సుమారు 5 లక్షల ఎకరాల్లో రైతులు పంట వేసే పరిస్థితి లేదు. ఇక్కడొక పనికిమాలిన ఎమ్మెల్యే ఉన్నాడు. పురుషోత్తమపట్నం ప్రాజెక్ట్‌కు భూము లిచ్చినవారికి న్యాయం చేయలేని జగన్ రెడ్డిని ప్రశ్నించలేదని, ఇలాంటి దుర్మార్గుడు రాజకీయాల్లో ఉండటానికే అనర్హుడు అని అన్నారు. ఇతన్ని, వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపితేనే రాష్ట్రానికి మోక్షం లభిస్తోందని చంద్రబాబు వెల్లడించారు.



# చెత్త పనులు చేస్తే చితక్కొడతాం

- దళిత డ్రైవర్‌ని హత్యచేయించిన ఎమ్మెల్సీ అనంతబాబుని వెంటేసుకుని తిరుగుతున్న జగన్
- రాష్ట్రంలో జే ట్యాక్స్.. రాజానగరంలో జక్కంపూడి ట్యాక్స్
- కోరుకొండలో టీడీపీ అధినేత రోడ్ షో, బహిరంగ సభ



కోరుకొండ (చైతన్యరథం): ప్రజలను రెచ్చకొడితే మళ్లీ కోలుకోలేని విధంగా రాజకీయ సమాధి చేసి భూస్థాపితం చేస్తారని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. మంగళవారం రాజానగరం నియోజకవర్గం కోరుకొండలో రోడ్ షో, బహిరంగ సభ నిర్వహించారు. చంద్రబాబుకు సభకు అభిమానులు, జనం భారీగా తరలివచ్చి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కాగా చంద్రబాబు బహిరంగ సభ సమయంలో విద్యుత్ సరఫరా అధికారులు నిలిపివేశారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. చెత్త పనులు చేస్తే చితక్కొడతామంటూ గట్టిగా హెచ్చరించారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయించిన స్థానిక ఎమ్మెల్యేని అరెస్టు చేయలేరా అని పోలీసులను నిలదీశారు. విద్యుత్ సరఫరా నిలిపివేతకు నిరసనగా సెల్‌ఫోన్ లైట్లు వేసి అభిమానులు తమ మద్దతు తెలిపారు. శిరోముండనం బాధితుడు ప్రసాద్‌కు ధైర్యం చెప్పారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్నందుకు తనకు జరిగిన అవమానాన్ని ప్రసాద్ చంద్రబాబుకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ఇంకెంత మంది దళితులను పొట్టనపెట్టుకుంటాడు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ద్రోహి జగన్‌ని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దళితులపై వైసీపీ ప్రభుత్వం అనేక దాడులకు తెగపడుతోందన్నారు. దళిత డ్రైవర్‌ని హత్యచేయించిన ఎమ్మెల్సీ అనంతబాబుని పక్కన పెట్టుకుని సీఎం జగన్ తిరిగారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రాజెక్టులను సీం జగన్ నాశనం చేశారని, గోదావరిపై ఉన్న ప్రతి లిఫ్ట్ ఇరిగేషన్ టీడీపీ తెచ్చిందేనన్నారు. భారతి సిమెంట్ ఎవరిది? వైసీపీ వాళ్ల ఆస్తులను అడ్డగోలుగా పెంచుకుంటుంటే మనం ప్రశ్నించొద్దా? అని నిలదీశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ బిల్లులు తగ్గిస్తామని, ఆవ భూముల్లో రూ.500 కోట్ల స్కామ్ జరిగిందన్నారు. రాష్ట్రం మొత్తం జే ట్యాక్స్.. రాజానగరంలో జక్కంపూడి ట్యాక్స్ నడుస్తున్నాయని, తూర్పు గోదావరి జిల్లాల్లో రోడ్లపై ప్రయాణిస్తుంటే నడుములు పోతున్నాయని అన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని జగన్... మూడు రాజధానులు కడతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

### సీఎం జగన్‌ను పట్టుకొచ్చి తాడుకు కట్టేసి ఆ రోడ్లపై నడిపించాలి... అప్పుడు తెలుస్తుంది

"ఈ సాయంత్రం పురుషోత్తపట్నం బయల్దేరాను, ఆ దారి చూశారా తమ్ము ళ్లూ... ఎంత అందంగా ఉందో! ఈ జగన్ మోహన్‌రెడ్డిని పట్టుకొచ్చి తాడుకు కట్టేసి రాజమండ్రి నుంచి ఆ రోడ్డుపై నేరుగా నడిపించుకుంటూ పోతే అప్పుడు బుద్ధొ స్తుంది. విమానాల్లో, హెలికాప్టర్లలో తిరగ డం కాదు... పరదాలు కట్టుకుని తిరగడం కాదు... ధైర్యం ఉంటే రా... ఈ రాజా నగరంలో, ఈ కోరుకొండలో ఇక్కడే మీటింగ్ పెడదాం... ప్రజల్లో తేల్చు కుందాం" అంటూ చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు.

### గురజాల నియోజకవర్గంలో...

# దుమ్మురేపిన యువగళం

**గ్రామాగ్రామాన యువనేతకు ఆత్మీయ స్వాగతం / పిడుగురాళ్ల బహిరంగసభకు పోటెత్తిన జనం**











గురజాల (చైతన్యరథం) : అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్మురేపింది. జూలకల్లు నుంచి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజల నుంచి స్పందన లభించింది. మాజీ ఎమ్మెల్యే యరపతినేని నేతృత్వంలో 101 మంది మహిళలు కలశాలతో లోకేష్‌కు స్వాగతం పలుకగా, వేదపండితుల ఆశీర్వచనాలు అందజేశారు. సాంప్రదాయ డప్పులు, థింసా నృత్యాలు, కేరళ వాయిద్యాలు, ఒంటెలు, అశ్వాలతో యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. బాణాసంచా మోతలు, పార్టీ కార్యకర్తల కేరింతల నడుమ ఉత్సాహంగా పాదయాత్ర సాగింది. దారిపొడవునా హారతులిస్తూ మహిళలు నీరాజనాలు పలికారు. ధరల పెరుగుదల, అరాచకపాలనతో అవస్థలు పడుతున్నామని గురజాల ప్రజల ఆవేదన వ్యక్తంచేశారు. మరికొద్దినెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకుసాగారు. భోజన విరామా నంతరం జానపాడు శివారు నుంచి ప్రారంభమైన పాదయాత్ర పిడుగురాళ్ల చేరుకుంది. పిడుగురాళ్ల కన్యకాపరమేశ్వరి గుడివద్ద జరిగిన బహిరంగసభకు జనం పోటెత్తారు. పట్టణంలో వీధుల న్నీ కిటలాడాయి. జనం భవనాలపైకి ఎక్కి యువనేత ప్రసంగాన్ని ఆసక్తిగా ఆలకించారు. 178వరోజు యువనేత లోకేష్ 19.6 కి.మీ.ల దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువనేత లోకేష్ 2373.7 కి.మీ.ల మేర పూర్తయింది. బుధవారం సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం చౌటపాపాయ పాలెంలో జరిగే బహిరంగసభలో లోకేష్ ప్రసంగిస్తారు. అనంతరం పాదయాత్ర పెదకూరపాడు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది.











## పులకేసి పాలనలో అన్నదాతల అష్టకష్టాలు!

జూలకల్లు ఎస్ ఎస్సీ కాలనీ వద్ద సెల్ఫీ దిగిన యువనేత లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది గురజాల అసెంబ్లీ నియోజకవర్గం జూలకల్లు శివార్లలోని నాగార్జునసాగర్ కుడికాలువ. నిర్వహణ లేకపోవడంతో గేట్లు శిథిలావస్థకు చేరి సరిగా నీరందక రైతులు నానాతంటాలు పడుతున్నారు. దిక్కుమాలిన ప్రభుత్వంలో గేట్లకు గ్రీజు పెట్టే పరిస్థితి కూడా లేదు. జగన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక అన్నమయ్య ప్రాజెక్టు, గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయాయి. పులకేసి పాలనలో రాష్ట్రప్రజలు ఇంకా ఎన్ని చిత్రాలు చూడాలోనని లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.





## జగనన్న కాలనీల స్థలాలు ఒక వర్గం వారికే ఇచ్చారు:

### లోకేష్‌కు జూలకల్లు గ్రామస్తుల వినతి

గురజాల నియోకవర్గం జూలకల్లు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి వ్యవసాయమే జీవనాధారం... కానీ దక్షిణ గడ్డ పొలానికి సాగునీటి సౌకర్యం లేదు. భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం. మా గ్రామంగుండా సాగర్ కుడి కాల్వ వెళ్తున్నా..దక్షణగడ్డ పొలాలకు నీరు అందడం లేదు. కుడికాలువపై సన్నిగండ్ల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి దక్షిణ గడ్డ పొలాలకు సాగునీరివ్వాలి. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినా ఎలాంటి ఉపయోగమూ లేదు. గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు సరిగా లేవు. గ్రామంలోని జగనన్న కాలనీల స్థలాలు ఒకవర్గం వారికే ఇచ్చారు. టీడీపీ వచ్చాక అన్ని వర్గాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

**అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించి ఇస్తాం ...**

జగన్మోహన్ రెడ్డికి దోపిడీపై ఉన్న శ్రద్ధ రైతాంగ సమస్యలపై లేదు. కొత్తప్రాజెక్టుల మాట దేవుడెరుగు, ఉన్న ప్రాజెక్టుల గేట్లకు గ్రీజ్ కూడా పెట్టలేని దివాలాకోరు ప్రభుత్వమిది. ఐదేళ్ల టీడీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294 కోట్లు ఖర్చు చేస్తే.. వైసిపి ప్రభుత్వం రూ.22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అధికారంలోకి వచ్చాక సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టి చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకుంటాం. పంచాయతీల నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించడంతో గ్రామాభివృద్ధికి కుంటుపడింది. సెంటుపట్టా పేరుతో రూ.7 వేల కోట్లు దోచుకొని అసలైన లబ్ధిదారులను గాలికొదిలేశారు. అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించి ఇస్తాం. మీకోసం పనిచేసే చంద్రన్నను సీఎం చేసేందుకు సహకారం అందించండి.

## ముస్లింలపై దాడులు పెరిగిపోతున్నాయి: పిడుగురాళ్ల ముస్లింలు



పిడుగురాళ్ల ఘంటసాల విగ్రహం వద్ద ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి..ఎస్సీల మాదిరి రక్షణ చట్టం కావాలి. ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకూ రుణాలు అందించాలి. బీసీ, ఎస్సీలకు ఏర్పాటు చేసిన విధంగా సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి. దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలి. పది, ఇంటర్ తో చదువు నిలిపేసిన పేద ముస్లిం విద్యార్థులకు ఉపాధి కొరకు శిక్షణ అందించాలి. వక్ఫ్ బోర్డుల ఆస్తులకు రక్షణ కల్పించాలి. మదరసాలో ఆఫీస్, అలీమ్ కోర్సులు అయిన వారికి ఉర్దూ టీచర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలి. నిబంధనలు సడలించి దుల్హన్ పథకాన్ని పేద ముస్లింలందరికీ వర్తింపజేయాలి. గురజాల నియోజకవర్గంలో జరిగిన దాడులపై న్యాయ విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలి.

**ఎటువంటి షరతులు లేకుండా దుల్హాన్ పథకం అందజేస్తాం...**

వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో తాలిబాన్ తరహా పాలన సాగుతోంది. గతంలో ఎన్నడూలేని విధంగా ముస్లిం మైనారిటీలపై తీవ్రమైన అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. గురజాల నియోజకవర్గం పెదగార్లపాడుకు చెందిన 6 ఏళ్ల ముస్లిం బాలికపై అత్యాచారం చేసిన వైసీపీ కామాంధుడికి ఇంతవరకు శిక్షపడలేదు...బాధిత కుటుంబానికి ఇప్పటికీ న్యాయం జరగలేదు. వక్ఫ్ బోర్డు ఆస్తుల రక్షణకోసం పోరాడిన ఇబ్రహీంను నరసరావుపేటలో దారుణంగా హత్య చేశారు. టీడిపి అధికారంలోకి వచ్చాక ముస్లింల ఆస్తులకు పటిష్టమైన రక్షణ కల్పిస్తాం. పేదముస్లింలకు ఇస్లామిక్ బ్యాంకు ద్వారా ఆర్థిక సాయం అందిస్తాం. ఎటువంటి షరతులు లేకుండా దుల్హాన్ పథకాన్ని పేద ముస్లింలందరికీ వర్తింపజేస్తాం.

## ఎస్సీలకు విదేశీ విద్య అందడం లేదు:

### పిడుగురాళ్ల ఎస్సీలు

పిడుగురాళ్ల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఎస్సీలు నారా లోకేస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో ఎస్సీల్లోని మహిళలకు డ్వాక్రా రుణాల ద్వారా రుణాలు అందించారు. దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం మహిళాభివృద్ధికి ఆర్థిక సాయం అందించడం లేదు. చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. విదేశీ విద్యను కూడా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. రాష్ట్రంలో యువతకు గంజాయి అలవాటు చేసి జీవితాలను సర్వనాశనం చేశారు. ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదివిన వారు మద్యం షాపుల్లో పనిచేస్తున్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యంచేసి పేద దళిత యువకులకు తీరని ద్రోహం చేశారు.

**అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరిస్తాం...**

ఎస్సీలకు ఖర్చు చేయాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి. ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో బెస్ట్ అవెయిలబుల్ స్కూల్ విధానాన్ని తీసుకొచ్చాం. ఎస్సీల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమపథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి దళిత యువకులకు స్వయం ఉపాధి రుణాలు అందజేస్తాం. అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరించి పేద విద్యార్థులకు సాయం అందిస్తాం.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి: జానపాడు గ్రామస్తులు

గురజాల నియోజకవర్గం జానపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జానపాడు శివారులో 180 ఎకరాల్లోని చెరువు ఉంది. అందులో 30 ఎకరాల్లో గత ప్రభుత్వం మంచినీటి చెరువుగా మార్చి ఎన్ఎస్పీ కాల్వ ద్వారా నీటిని సరఫరా చేసింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక చెరువుకు నీటి సరఫరా నిలిపివేసింది.

చెరువులో చేపలపెంపకం వల్ల నీటి సరఫరా నిలిచిపోయింది. వేసవికాలంలో అదే చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయి. జానపాడు గ్రామంలో 70 శాతం మేర రోడ్లు గత ప్రభుత్వం వేసింది. ఈ ప్రభుత్వం వచ్చక మిగిలిన రోడ్లు వేయలేదు.

గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 3 కి.మీ దూరంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. ప్రభుత్వమే ఇల్లు నిర్మిస్తుందని చెప్పి ఇప్పటికీ ఒక్క ఇల్లు కూడాపూర్తి కాలేదు. గ్రామంలో 90 శాతం మంది రైతులే ఉన్నారు. ఆర్బీకేల ద్వారా వ్యవసాయ పనిముట్లు, ఎరువులు అందడం లేదు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దళారులకు విక్రయించాల్సి వస్తోంది. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.

**రైతులు పండించిన పంట ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం...**

గ్రామీణ ప్రాంత ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వడం చేతగాని దద్దమ్మ జగన్మోహన్ రెడ్డి. కేంద్రం నిధులిచ్చినా ఉపయోగించుకోవడం చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం. ప్రజల దాహార్తిని తీర్చడం కంటే అక్రమ సంపాదనపైనే వైసిపి నేతలు దృష్టిసారిస్తున్నారు. తాగునీరు అందించాల్సిన చెరువును చేపలచెరువుగా మార్చి ప్రజలను ఇబ్బందిపెట్టడం దారుణం.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జానపాడుకు నీళ్లందించి తాగునీరు అందిస్తాం. అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న వైసిపి దొంగలపై ఉక్కుపాదం మోపుతాం.

అడ్డగోలు దోపిడీ కోసం ఆవాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లస్థలాలు కేటాయించి పేదలను ఇబ్బందిపెడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం. రైతులు పండించిన ప్రతిగింజను ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం.





# దొంగోడి ఇంట్లో దొంగల స్వైర విహారం!

(6వ పేజీ తరువాయి)

**గురజాలను అభివృద్ధి చేసింది టిడిపి!**

గురజాలను అభివృద్ధి చేసింది టిడిపి. 2014 నుండి 2019 వరకూ రూ.2265 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది గురజాల సింహం యరపతినేని శ్రీనివాస్. రూ.336 కోట్లతో 6 వేల టిడ్కో ఇళ్లు, రూ.216 కోట్లతో ఎన్టీఆర్ గృహాలు, రూ.220 కోట్లతో సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ భవనాలు, రూ.170 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు, సాగు, తాగు నీటి ప్రాజెక్టులు, గురజాల, పిడుగురాళ్ల పట్టణాల అభివృద్ధి, రూ.160 కోట్లతో పుష్కర ఘాట్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్క రోజు పడుతుంది. కానీ మీరు ఏం చేసారు? పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు.

**మాఫియాలకు అడ్డగా మార్చిన మహేష్**

గురజాలను అభివృద్ధి చేస్తారని మీరు భారీ మెజారిటీతో కాసు మహేష్ రెడ్డిని గెలిపించారు. అయన చేసింది ఏంటి? గురజాలకి గుండు కొట్టాడు. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాకి గురజాలని అడ్డాగా మార్చేసాడు. అతని అవినీతి, అరాచకాల గురించి తెలుసుకున్న తరువాత పేరు మార్చాను. కాసు. మహేష్ కాదు క్యాష్ మహేష్. అక్రమ మైనింగ్ లో వెయ్యి కోట్లు కొట్టేసాడు క్యాష్ మహేష్. అక్రమ మైనింగ్ లో రోజుకి రూ.20 లక్షలు కొట్టేస్తున్నాడు. ట్రాక్టర్ సున్నపురాయి కి రూ.1200 కే ట్యాక్స్. తెలంగాణ మద్యం తెచ్చి గురజాలలో అమ్మేస్తున్నారు క్యాష్ మహేష్ అండ్ గ్యాంగ్. నాలుగేళ్లలో రూ.1440 కోట్లు దోచుకున్నాడు.

**గ్రావెల్, ఇసుక దోపిడీ!**

అక్రమ గ్రావెల్ తవ్వకాల ద్వారా రూ.200 కోట్లు. అక్రమ ఇసుక రవాణా ద్వారా రూ.200 కోట్లు. పేకాట క్లబ్బులు, గంజాయి దందా నడుపుతున్నాడు క్యాష్ మహేష్. రూ.400 కోట్లు విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసాడు క్యాష్ మహేష్. పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్ వేసి రూ.200 కోట్లు సంపాదించాడు. నరసరావుపేటలో రూ.400 కోట్లతో భారీ షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం, హైదరాబాద్ గచ్చిబౌలిలో రూ.500 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ కడుతున్నాడు. నరసరావుపేట ములకలూరులో 100 ఎకరాలు కొట్టేసాడు. కోడి మేత, సున్నం తయారీ కంపెనీలను బెదిరించి కప్పం కట్టించుకుంటున్నాడు.

**క్యాష్ మహేష్ దోపిడీకి బలైన వాళ్లెందరో!**

దోపిడీలో జూనియర్ జగన్ ఈ క్యాష్ మహేష్. గురజాలలో క్యాష్ మహేష్ అరాచకాలకు సామాన్యులు బలైపోయారు. క్యాష్ మహేష్ మైనింగ్ దందాకి 8 మంది పిల్లలు బలైపోయారు. మైనింగ్ గుంతల్లో పడి 8 మంది పిల్లలు చనిపోయారు. 8 మందిలో ముగ్గురు బీసీలు, 3 మైనార్టీలు. 11 మంది టిడిపి కార్యకర్తల్ని, నాయకుల్ని దారుణంగా చంపించాడు క్యాష్ మహేష్. అందులో ఇద్దరు దళితులు, 1 గిరిజనుడు, ముగ్గురు బీసీలు, ముగ్గురు మైనార్టీలు ఉన్నారు. క్యాష్ మహేష్ అండ్ గ్యాంగ్ అరాచకాలకు ఫుల్ స్టాప్ పెడతాం. కేవలం 9 నెలలు ఓపిక పట్టండి, క్యాష్ మహేష్ ని క్యాట్ మహేష్ .. పిల్లి మహేష్ గా మార్చే బాధ్యత నాది.

**వైసిపి నాయకులు కబ్జాచేసిన ఆస్తులు వెనక్కి!**

పిడుగురాళ్లలో వైశ్య సోదరులకు చెందిన ఆస్తులను వైసిపి నాయకులు కబ్జా చేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీ ఆస్తులు మీకు తిరిగి ఇప్పిస్తాం. కబ్జాలకు పాల్పడిన వైసిపి నేతలపై చర్యలు తీసుకుంటాం. పిడుగురాళ్ల చిప్స్ మిల్లులు, పల్వరైజింగ్ మిల్లుల యజమానులను వైసిపి ప్రభుత్వం వేధిస్తుంది. నోటీసులు, కేసులు అంటూ వేధిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేసులన్నీ ఎత్తేస్తాం. పల్నాడు లో వడ్డెర కార్మికులను క్వారీ యజమానులుగా చేస్తాం.

**అధికారంలోకి వచ్చాక ప్రతిఇంటికీ కుళాయి!**

2024 లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం. గురజాలలో భారీ మెజారిటీతో టిడిపిని గెలిపించండి. టిడిపి గెలిచిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. తంగెడ, కొత్తపాలెం,పిల్లుట్ల గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం. కృష్ణానది నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గురజాల, దాచేపల్లి, మాచవరం మండలాల్లోని గ్రామాలకు సాగునీరు అందిస్తాం. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు టిడిపి హయాంలోనే 80 శాతం పూర్తయ్యింది. అధికారంలోకి వచ్చిన వెంటనే బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాం. టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తాం.

## వివేకా హత్య కేసులో విచారణ సంస్థలకు స్వేచ్ఛ కల్పించాలి

**- ఇందులో ఎవరి జోక్యం ఉండకూడదు : వై.ఎస్ సునీత**





పులివెందుల (చైతన్యరథం): వివేకానందరెడ్డి 72వ జయంతి సందర్భంగా ఆయన కుమార్తె సునీత పులివెందులలో వివేకా సమాధి వద్ద నివాళులర్పించారు. కుటుంబంతో కలసి కేక్ కట్ చేశారు. చిన్నప్పుడు తండ్రి తనకు చెప్పిన మాటలు జ్ఞాపకం వస్తున్నాయని సునీత కన్నీటి పర్యంతమయ్యారు. ఎవరైనా మనల్ని పొగిడితే పెద్దగా పట్టించుకోకూడదు అని విమర్శిస్తే మాత్రం తప్పులు సరిదిద్దుకోవాలని అమెకు వివేకా సూచించారని అన్నారు. తన తండ్రి హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగుతోందని దర్యాప్తు సంస్థలు వారి పని వారు చేసుకునే విధంగా స్వేచ్ఛ కల్పించాలని.. ఇందు లో ఎవరి జోక్యం ఉండకూడదని ఆమె వ్యా ఖ్యా నించారు. "నా చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తొస్తుర్తొ స్తున్నాయి. నేను ఇంటర్మీడియట్ చదువు తున్న సమయంలో అనుకుంటా.. ఎవరో ఏదో అన్నారని నేను చాలా బాధ పడుతున్నాను. అ సమయంలో నాన్న.. ఎవరైనా పొగిడితే పట్టిం చుకోకూడదని.. విమర్శి స్తే తప్పులు సరిదిద్దుకో వాలని నాకు సూచించారు. నాన్న హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తు సంస్థలుష్ఠ వారి పనిని వారు చేసుకునే విధంగా స్వేచ్ఛ కల్పించాలి. ఇందులో ఎవరి జోక్యం ఉండకూడదు." అని తెలిపారు.

## మహాశక్తి చైతన్యరథాన్ని ప్రారంభించిన అచ్చెన్నాయుడు

**- మహిళలకు టీడీపీ ప్రభుత్వం అందించబోయే సంక్షేమ పథకాలు వివరించాలని సూచన**

టెక్కలి (చైతన్యరథం) : తెలుగు రాష్ట్రాల్లో మహిళా శక్తిని బయటకు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుదేనని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. మహిళల స్వయం శక్తికి కృషి చేసిన ఘనత చంద్రబాబుది అని కొనియాడారు. మంగళవారం టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం టీడీపీ కార్యాలయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్య రథయాత్రను ప్రారంభించారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... మహిళల కోసం సుమారు 70 లక్షలకు పైగా దీపం కనెక్షన్ల ద్వారా గ్యాస్ సిలిండర్లు చంద్రబాబు ఇచ్చారని గుర్తు చేశారు. సైకో పరిపాలనలో దగాపడ్డ మహిళలు ఎంతోమంది ఉన్నారని... సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి.. మహిళల మాంగల్యాలను రూ.25 వేల కోట్లకు తాకట్టుపెట్టారని ధ్వజమెత్తారు. దిక్కులేని దిశా చట్టం తీసుకొచ్చామని గొప్పలు చెబుతున్న వైసీపీ నేతలు... దిశ చట్టం రాష్ట్రంలో ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. మహిళలపై రోజు రోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, న్యాయం చేయాలని మహిళా వర్గం మొత్తం రోడ్లపైకి వచ్చి పోరాడుతుంటే ఈ సీఎం వైఎస్ జగన్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహాశక్తి పథకాన్ని చంద్రబాబు కానుకగా ఇచ్చారని తెలిపారు. మహాశక్తి పథకాన్ని చైతన్య రథయాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, మహిళలకు టీడీపీ ప్రభుత్వం అందించబోయే సంక్షేమ పథకాలను వివరించి పార్టీని బలోపేతానికి కృషి చేయాలని నియోజకవర్గం మహిళలను అచ్చెన్నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు, నియోజకవర్గం మహిళా నేతలు, నాలుగు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు, మహిళా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# అవిశ్వాసాల పర్వం-27లో ఒకటే హిట్

- **లోక్ సభలో నిర్ణయించబడ్డ అవిశ్వాస తీర్మానాలు - 27**
- **పడిపోయిన ప్రభుత్వాలు - 1**
- **తీర్మానానికి అనుకూలంగా పడ్డ అత్యధిక ఓట్లు - 251**
- **తీర్మానానికి వ్యతిరేకంగా పడ్డ అత్యధిక ఓట్లు - 347**
- **ఓడిన ప్రతిపక్ష, అధికార పక్షాల మధ్య అత్యల్ప తేడా - 14**
- **అత్యధిక అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్న ప్రధాని - ఇందిరాగాంధి (15)**
- **అత్యధిక అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించింది - జ్యోతిర్మయిబసు (4)**

రెండవసారి ప్రధానిగా కొనసాగుతున్న నరేంద్రమోడీ లోక్ సభలో రెండవ అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన ఈ తీర్మానంపై మంగళవారం చర్చ ప్రారంభం కాగా గురువారం నాడు చర్చ ముగిసిన అనంతరం మోది సమాధానమిస్తారు.

1952లో మొదటి లోక్ సభ ప్రారంభమైనప్పటి నుండి ప్రస్తుత అవిశ్వాస తీర్మానం చేపట్టటానికి ముందువరకు ప్రతిపక్షాలు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా 27 సార్లు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టటం జరిగింది. వాటిలో 26 వీగిపోగా ఒక్క సందర్భంలో మాత్రం అప్పటి ప్రభుత్వం మాత్రం రాజీనామా చేసింది.

### ప్రభుత్వ జవాబుదారీతనం

భారత రాజ్యాంగం 75(3) అధికరణ ప్రకారం కేంద్ర మంత్రిమండలి లోక్ సభకు బాధ్యులై ఉండవలెను. అనగా.. లోక్ సభ విశ్వాసం ఉన్నంతవరకే మంత్రి మండలి కొనసాగుతుంది.. లోక్ సభలో మెజార్టి కోల్పోతే రాజీనామా చేయాల్సివుంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల సార్వభౌమాధిపత్యాన్ని శాసన వ్యవస్థల ద్వారా కొనసాగించటానికి ఈరాజ్యాంగ సూత్రాన్ని రూపొందించారు. ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారా ఈ ప్రజాధికారాన్ని ఎలా కొనసాగించాలన్న విషయంపై రాజ్యాంగంలో నిర్దిష్ట ప్రతిపాదన చేయలేదు. రాజ్యాంగం పేర్కొన్న కేంద్ర ప్రభుత్వ జవాబుదారీతనాన్ని అమలు చేయుటకు లోక్ సభ రూల్ 198 కింద 'అవిశ్వాస తీర్మాన' ప్రక్రియను పొందుపరచి వివరించారు. ఈ రూలు కింద.. కేంద్ర ప్రభుత్వం లోక్ సభ విశ్వాసాన్ని కోల్పోయిందని ఎవరైనా సభ్యులు భావిస్తే 50 మంది సభ్యుల సంతకాలతో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చు. తీర్మానాన్ని నిబంధనల మేరకు సమర్పిస్తే లోక్ సభ స్పీకర్ దాన్ని అనుమతించి చర్చా సమయాన్ని నిర్ణయిస్తారు. అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో సభలో ఉన్న సభ్యుల్లో సగానికి పైగా సభ్యులు మద్దతిస్తే తీర్మానం ఆమోదించబడి కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయాల్సివుంటుంది.

1952 నుండి గత 71 సంవత్సరాల పాటు లోక్ సభ చేపట్టి నిర్ణయించిన 27 అవిశ్వాస తీర్మానాల ఓటింగ్ సరళి, పరిణామాలను తెలుగుదేశం నాలెడ్జ్ సెంటర్ విశ్లేషించినప్పుడు ఆసక్తికర విషయాలు వెలువడ్డాయి. వాటిని మీకందిస్తున్నాం.

### ప్రధానమంత్రుల వారీగా అవిశ్వాస తీర్మానాలు

ఇప్పటివరకు ప్రధానులుగా పనిచేసిన 10 మందిలో ఇందిరాగాంధి తమ 16 ఏళ్ల పాలనలో అత్యధికంగా 15 అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్నారు. 17 సంవత్సరాలుగా అత్యధికంగా మొదటి ప్రధానిగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూ అత్యల్పంగా ఒకే తీర్మానాన్ని ఎదుర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మరియు పి.వి.నరసింహరావు మూడేసి, మురార్జీదేశాయ్ 2, నెహ్రు, రాహుల్‌గాంధి,పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్రమోడీ (ప్రస్తుత అవిశ్వాస తీర్మానం ముందు వరకు) ఒకటి చొప్పున అవిశ్వాస పరీక్షలను ఎదుర్కొన్నారు.

### ఓటింగ్ సరళి

ఆయా అవిశ్వాస తీర్మానాలపై జరిగిన ఓటింగ్ సరళి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. నెహ్రూ, శాస్త్రీల హయాములో వారి ప్రభుత్వాలకున్న భారీ మద్దతు స్పష్టంకాగా.. అనంతరం అధికారం చేపట్టిన ఇందిరాగాంధి హయాంలో పెరిగిన ప్రతిపక్షాల బలం వెల్లడైంది. రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి తన సాధారణ జీవనం,సమర్థవంతమైన పాలన, జైజవాన్-జై కిసాన్ నినాదం, చైనాతో యుద్ధంలో పోరాట పటిమను ప్రకటించి ప్రజాదరణ పొందినా తన రెండేళ్ల పాలనలోనే మూడు సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు.

మురార్జీదేశాయ్ ప్రధానమంత్రిత్వంలో కేంద్రంలో ఏర్పడిన మొదటి సంకీర్ణ ప్రభుత్వానికి ఎదురైన కష్టాలు ఆయన ఎదుర్కొన్న రెండు అవిశ్వాస పరీక్షా సమయంలో బయటపడ్డాయి.మొదటిసారిగా మే 1978 లో జరిగిన బలపరీక్షలో మౌఖికవాణి ఓటింగ్‌లో ప్రభుత్వం బయటపడగా.. మరుసటి సంవత్సరమే ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రతిపాదించిన బల పరీక్షలో జనతా పార్టీ ప్రభుత్వం రాజీనామా చేసింది. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ కొనసాగుతున్న సమయంలోనే ఓటింగ్‌కు ముందే ప్రధాని మురార్జీదేశాయ్ రాజీనామా చేయడంతో ఆయన ప్రభుత్వం పడిపోయింది. ఈఒక్క సందర్భంలోనే లోక్ సభ చేపట్టిన అవిశ్వాస తీర్మానం ప్రభుత్వ పతనానికి దారితీసింది.

నెహ్రూ, గాంధీయేతర కుటుంబం నుంచి మొదటిసారి ప్రధాని అయిన పివి నరసింహరావు తమ ఐదేళ్ల కాలంలో మూడుసార్లు అవిశ్వాస పరీక్షను ఎదుర్కొని రెండు సార్లు అత్యల్ప తేడాతో పరీక్ష నెగ్గగలిగారు.

### ఆయా ప్రభుత్వాల బలాబలాలు

**అవిశ్వాస తీర్మానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వాలకు అనుకూలంగా పడ్డఅత్యధిక ఓట్లు:**

1. జవహర్ లాల్ నెహ్రూ (1962లో మొదటి అవిశ్వాస తీర్మానం) పొందిన ఓట్లు - 347
2. పివి నరసిహరావు (1992 డిసెంబర్ లో 24వ అవిశ్వాస తీర్మానం) - 336
3. ఇందిరాగాంధి (ఆగస్టు 1982లో 21వ అవిశ్వాస తీర్మానం) - 333
4. నరేంద్ర మోడీ (జులై 2018లో 27వ అవిశ్వాస తీర్మానం) - 330
5. లాల్ బహదూర్‌శాస్త్రి (అగస్టు 1965 లో 4వ అవిశ్వాస తీర్మానం) - 218

**అవిశ్వాస తీర్మానాలకు అనుకూలంగా వచ్చిన అత్యధిక ఓట్లు :**

1. పీవీ నరసింహారావుకు వ్యతిరేకంగా (జులై 1993లో 25వ అవిశ్వాస తీర్మానం) - 251
2. పీవీ నరసింహారావు (జులై 1992లో 23వ అవిశ్వాస తీర్మానం) - 225
3. ఇందిరా గాంధి (మే 1981లో 19వ అవిశ్వాస తీర్మానం) - 192
4. అటల్ బిహారీ వాజ్‌పేయి (ఆగస్టు 2003లో 26వ అవిశ్వాస తీర్మానం) - 189
5. ఇందిరా గాంధి (మార్చి 1967లో 7వ అవిశ్వాస తీర్మానం) - 162

### లోక్ సభలో అత్యల్ప మద్దతు పొందిన అవిశ్వాస తీర్మానాలు

1. ఇందిరా గాంధి ప్రధానిగా ఉన్నప్పుడు (నవంబర్ 1966లో 6వ అవిశ్వాస తీర్మానం) - 36
2. లాల్ బహుదూర్‌శాస్త్రి (మార్చి 1965 లో మూడవ అవిశ్వాస తీర్మానం)-44
3. లాల్ బహుదూర్‌శాస్త్రి (సెప్టెంబర్ 1964లో రెండవ అవిశ్వాస తీర్మానం) - 50
4. ఇందిరా గాంధి (నవంబర్ 1973లో 13వ అవిశ్వాస తీర్మానం) - 54
5. ఇందిరా గాంధి (ఆగస్టు 1966లో 5వ అవిశ్వాస తీర్మానం) - 61

### అతి స్వల్ప తేడాతో వీగిపోయిన అవిశ్వాస తీర్మానాలు:

1. పివి నరసింహారావు (జులై 1993లో 25వ అవిశ్వాస తీర్మానం) - 14 ఓట్ల తేడా
2. పివి నరసింహారావు (జులై 1992లో 23వ అవిశ్వాస తీర్మానం) - 46
3. ఇందిరా గాంధి (మార్చి 1967లో 7వ అవిశ్వాస తీర్మానం) - 95
4. ఇందిరా గాంధి (జులై 1970లో 12వ అవిశ్వాస తీర్మానం) - 106
5. అటల్ బిహారీ వాజ్‌పేయి (ఆగస్టు 2006లో 26వ అవిశ్వాస తీర్మానం) - 123

### అవిశ్వాస తీర్మానాలు ఎక్కువగా ప్రతిపాదించిన లోక్ సభ సభ్యులు

1. జ్యోతిర్మయి బసు - 4 (అన్ని ఇందిరా గాంధికి వ్యతిరేకంగా)
2. అటల్ బిహారీ వాజ్ పేయి - 2 (ఇందిరా గాంధి, పీవీ నరసింహారావులకు వ్యతిరేకంగా)
3. మధు లిమాయే -2 (ఇందిరా గాంధికి వ్యతిరకంగా)
4. జేబి కృపలాని - 1 (నెహ్రూకి వ్యతిరేకంగా)
5. సి.మాధవరెడ్డి - 1 (రాహుల్ గాంధికి వ్యతిరేకంగా)

6.సోనియా గాంధి - 1 (వాజ్ పేయికి వ్యతిరేకంగా)

### విశ్వాస తీర్మానాలు

లోక్ సభలో తమ ప్రభుత్వ మెజార్టీపై అనుమానాలు రేకెత్తించబడిన లేక కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తమ బలాన్ని నిరూపించుకోవడానికి ఆయా ప్రధాన మంత్రులు విశ్వాస తీర్మానాలను ప్రవేశపెడతారు. రాజ్యాంగం ప్రకారం అవిశ్వాస తీర్మానాల ప్రతిపాదనకు లోక్ సభ రూల్ 198 ప్రకారం నిర్దిష్ట విధానం పేర్కొనబడితే.. విశ్వాస తీర్మానాలకు సంబంధించి సాధారణ రూల్స్ మేరకు విశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టవచ్చు.

మూడు సందర్భాల్లో తాము ప్రతిపాదించిన విశ్వాస తీర్మానాలు లోక్ సభలో ఓడింపబడి అయా ప్రధానులు రాజీనామా చేయడంతో ప్రభుత్వాలు పడిపోయాయి.

1. నవంబర్ 1990లో అప్పటి ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రతిపాదించిన విశ్వాస తీర్మానం ఓడిపోయింది.
2. నవంబర్ 1997లో ప్రధాని హెచ్‌డి దేవగౌడ ప్రభుత్వం విశ్వాస పరీక్షలో పరాజయం చెందింది.
3. నవంబర్ 1999లో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతిపాదించిన విశ్వాస తీర్మానం ఓటమిపాలైంది.

పై విశ్లేషణ ప్రకారం లోక్ సభలో ప్రతిపక్షాలు ప్రభుత్వాలను ఓడించే బలం తమకు లేదని తెలిసినా కొన్ని ఉద్దేశాలను ఆశించి.. ప్రధానంగా అప్పటి ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపేందుకు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెడతాయని స్పష్టమౌతోంది.

అదేరీతిలో.. మణిపూర్‌లో మూడు నెలలుగా సాగుతున్న హింసాకాండపై ప్రతిపక్షాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినా స్పందించని ప్రధాని నరేంద్ర మోడీని అ విషయంపై మాట్లాడక తప్పని పరిస్థితి కల్పించే ఉద్దేశంతో మోడీకి వ్యతిరేకంగా రెండవది.. మొత్తంగా 28 వ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షాలు ప్రతిపాదించాయి. ఈ తీర్మానంపై జరిగే చర్చకు మోడీ గురువారంనాడు సమాధానం చెబుతారు.

సంపాదకీయం
చైతన్యరథం

# తితిదే చైర్మన్‌కు బలహీనవర్గాలవారు అర్హులు కారా..?

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డిని నియమించడం వివాదాస్పదంగా మారింది. ఈయనను టీటీడి చైర్మన్‌గా నియమించడం హిందూసమాజాన్ని అవమానించడమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షులు ఆనందాశ్రమ పీఠాధిపతి స్వామి శ్రీనివాసానంద విమర్శించారు. అదేవిధంగా యాదవ వర్గానికి చెందిన వారికి టీటీడి చైర్మన్ పదవి ఇస్తారని ఇన్నాళ్లూ ప్రచారం చేసి ఈ రోజు ముఖ్యమంత్రి తన సొంత సామాజికవర్గానికి టీటీడి చైర్మన్ పదవి ఇచ్చారని, దీనిని నిరసిస్తూ కర్నూల్ జిల్లా ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ప్రధాన అనుచరుడు, యాదవహక్కుల పోరాట సమితి రాష్ట్ర సహాయకార్యదర్శి రమేష్‌యాదవ్ వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీకి యాదవులు అండగా ఉంటే వారిని కేవలం ఓట్ల కోసం వినియోగించుకుంటున్నారని, పదవులు ఇవ్వటం లేదని ఆయన విమర్శించారు. ఇది యాదవుల ఒక్కరిదేకాదు మిగతా అన్ని వర్గాలు జగన్ పాలనలో ఆవేదనకు గురవుతున్నాయి. ఇతర కులాలను ఓట్ల కోసం ఉపయోగించుకున్న వైసీపీ పదవుల దగ్గరకు వచ్చేసరికి వారికి మొండి చెయ్యి చూపించి తమ సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తుండటం వారిని తీవ్రంగా కలిచివేస్తున్నది. ముఖ్యంగా బడుగు బలహీనవర్గాలకు ముఖ్యమైన పదవులు ఇవ్వటంలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న విధానాన్ని చూసి జగన్ సర్కార్‌పై వారు రగిలిపోతున్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకునేవరకు తమపై ముద్దులు కురిపిస్తూ, ఎక్కడాలేని ప్రేమను తమపై చూపించిన జగన్‌కు అధికారంలోకి వచ్చిన తర్వాత తమ వర్గం వారు తప్ప మరెవరూ కళ్లకు కనబడటం లేదని బడుగులు ఆవేదన చెందుతున్నారు.

తితిదే పాలకమండలిలో తమకు అవకాశం కల్పించాలని గిరిజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు అక్కులప్ప డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవుల్లో పెద్ద పీట వేస్తున్నామని చెబుతున్న జగన్ టీటీడి బోర్డులో ఎస్టీలను ఎందుకు నియమించడం లేదని ఆయన ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటగా తితిదే చైర్మన్‌గా తన బంధువైన వై.వి.సుబ్బారెడ్డిని నియమించారు. రెండవసారి కూడా వై.వి.సుబ్బారెడ్డిని ఆ పదవిని కట్టబెట్టి మొత్తం నాలుగేళ్లపాటు కొనసాగించి, మూడవసారి కూడా తన బంధువు కరుణాకర్‌రెడ్డికి తితిదే చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఈ విధంగా మూడుసార్లు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ పదవిని తన సామాజికవర్గం వారికి, తన బంధువులకే కట్టబెట్టడం ఏవిధంగా సమంజసమని బలహీనవర్గాలు జగన్‌ను ప్రశ్నిస్తున్నాయి. గతంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సైతం రెండుసార్లు తన సామాజికవర్గానికి చెందినవారిని తితిదే చైర్మన్‌లుగా అవకాశం కల్పించారు. జగన్ పాలనలో తితిదే చైర్మన్‌లుగా పని చేయడానికి బలహీనవర్గాలకు అర్హత లేదా? అని వారు ప్రశ్నిస్తున్నారు. అన్ని ముఖ్యమైన పదవుల్లో చైర్మన్‌లుగా, అధ్యక్షులుగా తన వర్గానికి చెందిన వారిని ముఖ్యమంత్రి నియమించుకుని అందులో సభ్యులుగా ఇతర వెనుకబడిన వర్గాలవారికి పదవులు ఇస్తూ తమను అవమానిస్తున్నారని బలహీనవర్గాలు ఆవేదన చెందుతున్నాయి. ప్రభుత్వ సలహాదారులుగా, సకల శాఖల మంత్రిగా ప్రభుత్వంలో అన్నీతానై వ్యవహరిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి, చీఫ్ సెక్రటరీ, డీజీపీ, టీటీడి చైర్మన్ వంటి ముఖ్యమైన పోస్టులను తన వర్గానికే కట్టబెట్టడం ద్వారా ఇతర కులాలపై తనకు ఏమాత్రం విశ్వాసం లేదని జగన్ చెబుతున్నారు. జగన్ పాలనలో ముఖ్యమైన పదవుల్లో పనిచేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అర్హత లేదా? అని వారు ప్రశ్నిస్తున్నారు. చైర్మన్‌లుగా తన సొంత సామాజిక వర్గానికి పదవులు ఇచ్చి వారి దగ్గర చేతులు కట్టుకుని పని చేయడం కోసం బలహీనవర్గాలకు చిన్నచిన్న పదవులు కట్టబెట్టి పెత్తందారుల చెప్పు కింద రాయిలా పడి ఉండాలని జగన్ సందేశం ఇస్తున్నారు. జగన్‌కు ఉన్న ఫ్యాక్షనిజం మనస్తత్వం కారణంగా తనవర్గం వారు బలహీనవర్గాలపై దాడులు చేస్తూ ఎన్ని అఘాయిత్యాలకు పాల్పడుతున్నా వారిని వారించకుండా మరింతగా ఉసిగొల్పుతున్నారు. పైపెచ్చు బీసీలు, ఎస్సీలపై దాడులు చేస్తూ వారిపైనే పోలీసులచేత కేసులు నమోదు చేయించి వేధింపులకు గురి చేస్తున్నారు.

ఇవేకాకుండా భూమన కరుణాకర్‌రెడ్డిపై క్రిస్టియన్ అనే ముద్ర ఉన్నది. తన కుమార్తె వివాహాన్ని క్రిస్టియన్ పద్ధతిలో నిర్వహించిన ఈయనను కలియుగ దైవం వేంకటేశ్వరుడు కొలువుండే తిరుమల చైర్మన్‌గా నియమించడం అంటే టీటీడి పవిత్రతను నాశనం చేయడమేనని స్వామి శ్రీనివాసానంద విమర్శించారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరుణాకర్‌రెడ్డిని టీటీడి చైర్మన్‌గా నియమించినప్పుడు సైతం క్రిస్టియన్‌కు ఈ పదవి ఏ విధంగా కట్టబెడతారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. అదేవిధంగా వేంకటేశ్వర స్వామిని ఈయన గతంలో నిందించారని అటువంటి వ్యక్తిని తితిదే చైర్మన్‌గా ఏవిధంగా నియమించారని విమర్శించడంతో తీవ్ర దుమారం రేగింది. ఎన్ని విమర్శలు వచ్చినా లెక్క చేయకుండా ఆయనను ఆ పదవిలో కొనసాగించారు. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు ప్రపంచంలో ఉన్న హిందువులందరికీ ఆరాధ్య దైవం.కోట్లాది మంది హిందువులకు అతి ముఖ్య ఆరాధ్యకేంద్రం తిరుమల దేవస్థానం. ఈ క్షేత్రాన్ని హిందువులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఇటువంటి క్షేత్రాన్ని తన రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ వినియోగించుకుంటున్నారు. గతంలో వేంకటేశ్వరుడి దర్శనానికి జగన్ వచ్చినప్పుడు ఇతర మతాలవారు దేవస్థానంలోని రిజిస్టర్‌లో వేంకటేశ్వరుడిపై తమకు నమ్మకం ఉన్నదని డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతనే దర్శనానికి వెళ్లాలని చెప్పినప్పటికీ వినకుండా, మందీమార్బలంతో దైవదర్శనానికి వెళ్లి హిందువుల మనోభావాలను గాయపరిచారు. దేవస్థానంలో ఉన్న పింక్ డైమండ్ చంద్రబాబు దొంగిలించి విదేశాలకు తరలించారని అబద్ధాలు ప్రచారం చేసి, దేవుడినిసైతం తన రాజకీయాలకు ఉపయోగించుకున్న నీచ చరిత్ర జగన్‌ది. పాలకులు అన్ని మతాలను, అన్ని కులాలను సమదృష్టితో చూడాలి. అధికారం చేతిలో ఉందికదా అని చట్టాలను, రాజ్యాంగాన్ని, కోర్టులను, సాంప్రదాయాలను లెక్కచేయకుండా మేమేంచేసినా చెల్లుబాటు అవుతుందనే అహంకారంతో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. సమయం కోసం వేచిచూస్తున్నారు. గత తెలుగుదేశం పాలనలో రెండుసార్లు బలహీనవర్గాలకు చెందిన వారిని టీటీడి చైర్మన్‌లుగా నియమించడం జరిగింది. దీనిని ఆదర్శంగా తీసుకుని జగన్ ప్రభుత్వంసైతం కరుణాకర్‌రెడ్డి నియామకాన్ని ఉపసంహరించి బలహీనవర్గాలకు ప్రాధాన్యత ఇస్తే ప్రజలందరూ హర్షిస్తారు.

## ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌పై టీజీ భరత్ ఆగ్రహం

**క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ డిఫర్ మేషన్ కేసు వేస్తా**



కర్నూలు (చైతన్యరథం): కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌పై కర్నూలు టీడీపీ ఇన్‌ఛార్జ్ టీజీ భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాఫీజ్ ఖాన్ గాలి ఎమ్మెల్యే అని వైసీపీ నాయకులే అంటున్నారు. కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీలో డబ్బులు తిన్నారని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ నాపై ఆరోపణలు చేశారు. నేను డబ్బులు తిన్నట్టు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ నిరూపించాలి. నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా. అసలు నేను కర్నూలులోనే ఉండను. వ్యాపారాలు చేసుకుంటా. ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహణపై ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సీబీఐ,సీఐడీ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించుకో. నేను డబ్బులు తిన్నట్టు ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆరోపణలు చేస్తున్నారు. 24 గంటల లోపల క్షమాపణలు చెప్పాలి. లేకపోతే ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌పై క్రిమినల్ డిఫర్ మేషన్ వేస్తాను. ఎగ్జిబిషన్ సొసైటీలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్, వైసీపీ నేతలు సభ్యులుగా ఉన్నారు. ఆ విషయాన్ని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తెలుసుకోవాలి." అని టీడీపీ ఇన్‌ఛార్జ్ టీజీ భరత్ మండిపడ్డారు.

## వరదొస్తే కాపాడరు.. కరువొస్తే కనికరించరు..

- రైతుల బతుకుల్ని బుగ్గిపాలు చేస్తున్న జగన్ రెడ్డి సర్కారు
- పొలాలు ఎండిపోయి బాధపడుతున్న రైతాంగాన్ని పరామర్శించిన వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): రాష్ట్రంలో రైతులు బతకాలంటేనే భయపడే పరిస్థితిని జగన్‌రెడ్డి ప్రభుత్వం కల్పిస్తోందని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా అగ్రహం వ్యక్తం చేశారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెంలో నీరు లేక నెర్రెలిచ్చిన పొలాలను పరిశీలించారు. పంటలు ఎండిపోయి ఆవేదన చెందుతున్న రైతుల్ని కలిశారు. తాామున్నామని భరోసా కల్పించారు. గతంలో పూడుకుపోయిన డ్రైన్లతో వరద మొత్తం పొలాల్లోకి చేరి పంట మునిగిపోతే ఎక్స్‌కావేటర్లు అందించి మురుగు తొలగించి, పంటను కాపాడాం. కానీ నేడు ఎండలకు పొలాలు ఎండిపోయి నెర్రెలు చీలిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన అధికారులు, పాలకులు కనీసం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. జగన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రైతులపై కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నీరు లేక పొలాలు ఎండిపోతుంటే.. కనీసం పట్టించుకోవడం లేదు. ఇలాంటి ఎమ్మెల్యే ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. రైతాంగానికి నీరివ్వమని అడగలేని అసమర్థ ఎమ్మెల్యే ఉండి ఏం ప్రయోజనం అని ఎమ్మెల్యే కైలే అనిల్ పనితీరును తూర్పారబట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మైనేని శ్రీనివాసరావు, బెజవాడ శ్రీనివాసరావు, నాగబాబు, అప్పికట్ల సమీర్, వంపుగడవల రాఘవ, మద్రివాడ సెక్రటరీ గూడే రమేష్, బెజవాడ లతాశ్రీ, వెంకటరామయ్య స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర దశా, దిశ మార్చగలిగే సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉంది

**టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాలు అందజేస్తాం - చైతన్యరథ యాత్రను ప్రారంభించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**





నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర దశా, దిశ మార్చగలిగే సత్తా ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతాయన్నారు. నేను కష్టాల్లో ఉన్నవేళ నాకు అండగా నిలబడి, ఇంత పెద్దఎత్తున గొల్లకందుకూరులో మహిళలు వచ్చి ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం మహాశక్తి ద్వారా తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మెన్ తాళ్ళపాక అనురాధ, మంగళపూడి దయాకర్ రెడ్డి, మంగళపూడి భాస్కర్ రెడ్డి, వినుకోటి వేమయ్య, రంగయ్య, తోడేటి మురళి, గోగుల అంజనేయులు, బైనబోయిన పెంచలయ్య, మస్తానయ్య గుంజి కిరణ్, బెల్లంకొండ అజయ్, దయాకర్,దద్దోలు అంకయ్య, చింతగింజల శ్రీనయ్య, తాటిపర్తి శ్రీనయ్య, గుడి మధు, సందీప్ రెడ్డి, పెంచలయ్య, గుడి వెంకటేశ్వర్లు, అంబటి సురేష్, బెల్లంకొండ కృష్ణయ్య, సి.హెచ్. హరిబాబు, తాడిపత్రి రమేష్, కొండా లచ్చ రెడ్డి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రక్షణ, అధికారంలోకి వచ్చాక భక్షణ ఇదే జగన్ తీరు

- మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు




విశాఖపట్నం (చైతన్యరథం) : జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ రక్షణ , అధికారంలోకి వచ్చాక బక్షణ ఇది జగన్ తీరని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. జగన్ రెడ్డి విశాఖపట్నంలో దురాగతాలను ఎండగడుతూ విశాఖ ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డికి వ్యతిరేకంగా జిల్లా టీడీపీ అధ్వర్యంలో అధ్య క్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం దగ్గర భారీ నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇక్కడే సేవ్ విశాఖ పేరుతో జగన్ భారీ మీటింగ్ పెట్టాడు. ప్రజలందరూ నిజమని నమ్మి జగన్‌ని గెలిపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విలువైన అన్ని భూములను దోచేశారన్నారు. నాలుగు దిక్కులా ఉన్న వేల కోట్ల రూపాయలు విలువ చేసే భూములు కొట్టేశారని ఆరోపించారు. జగన్ విశాఖకు రావడం శుభవార్త కాదు ప్రజలకు చేదువార్త అని అన్నారు. జగన్ విశాఖ రాకుండానే జాలు ప్రపోస్ ప్రభుత్వ అస్తులు తనకా వంటి దురాగతాలు జరుగుతుంటే అతనొస్తే ఇంకా ఎన్ని అనర్థాలు జరుగుతాయో అని అన్నారు. సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం అని చెప్పారు.

## నంద్యాలలో నియోజకవర్గ సర్వసభ్య సమావేశం

- హాజరైన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి
- సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపు



నంద్యాల (చైతన్యరథం) : గోస్పాడు మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం అబ్జర్వర్ రవి, మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు,నంద్యాల, గోస్పాడు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని తెలిపారు. టిడిపి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడి లాగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టి పరిశీలకుడు రవి క్లస్టర్ల పనితీరుపై సమీక్ష జరిపినారు. గ్రామ ఇన్చార్జి ఉప్పలపాటి బాలీశ్వర్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం విందు ఏర్పాటు చేశారు.

## సమస్యలపై ఎలా స్పందించాలి..?

- ప్రత్తిపాడులో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం



ప్రత్తిపాడు (చైతన్యరథం) : పెద శంకర్ల పూడి టీడీపీ కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమన్వయ కమిటీ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న వివిధ సమస్యలు పై చర్చించడం జరిగింది. సమస్యలపై ఎలా స్పందించాలి, ఎలా పోరాడాలి అనే అంశాలు పై మాట్లాడడం జరిగింది. కలిసి పనిచేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ సత్య ప్రభరాజా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణ బాబు మాట్లాడుతూ నియోజకవర్గ టీడీపీ శ్రేణులు అంతా రాజా కి సహకరించిన విధంగానే సత్య ప్రభకి సహకరించాలని తెలుగుదేశం పార్టీ జెండా నియోజకవర్గంలో ఎగర వేయాలని కోరారు.

### తెలుగుదేశం పార్టీ..

# పేదోడికి అండగా ఉండే పార్టీ

- టీడీపీ హయాంలో కళ్యాణ మండపాలు కట్టించాం
- జగన్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- మహాశక్తి ప్రచారం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ పేదోడు అండగా ఉండే పార్టీ అని, ప్రతి ఒక్కరూ కూడా పార్టీకి మద్దతుగా ఉండి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని, అందరూ ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే వర్మ కోరారు. మండలంలో మంగితుర్తి, చిత్రాడ గ్రామాలలో మహాశక్తి కార్యక్రమాలు వర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో అన్ని గ్రామలులో సి.సి.రోడ్లు వేయడం జరిగిందని, అవసరమైన చోట టీసీ, ఎస్సీ, కాపు కళ్యాణ మండపాలు కేటాయించామని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగున్నారేళ్ళు గడుస్తున్న ఏ గ్రామంలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవని, వచ్చినప్పటి నుండి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అన్ని రంగాలు వారిని ఇబ్బందులకు గురి చేసారు. ప్రాజెక్ట్ ఎక్కడ కూడా పూర్తి చేయకుండా నిధులన్నీ కూడా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రైతులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆయన వాపోయారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు మహానాడు వేదికగా ప్రకటించి రాష్ట్ర ప్రజలు భవిష్యత్తుకు హామీలు ఇచ్చారు. మహాశక్తి ద్వారా ఆడపడుచులకు "ఆడబిడ్డ నిధి" కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఆడబిడ్డకు 1500 రూ.లు. 18 సం.లు నుంచి 59 సం.లు వరకూ ఎంత మంది ఉన్నా సరే కలిపిస్తారు. "తల్లికి వందనం" పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరకి ఒక్కొక్కరికి ఏడాదికి 15000 రూ.లు ఇస్తారు. "దీపం" పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తారు. చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపులు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సఖుమళ్ళ గంగాధర రావు, బర్ల అప్పారావు, మంగితుర్తి నాయకులు కొమ్మిరెడ్డి బాబురావు, యాళ కొండయ్య, కసిరెడ్డి సుబ్రహమణ్యం, కుంచె వెంకటరావు, వల్లు గోవిందు, విత్తనాల ఏసుబాబు, మహిళా ప్రెసిడెంట్ అన్నపూర్ణ, ముత్యాల దివ్య, గాయత్రీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల దుస్థితిపై ఎమ్మెల్యేను ప్రశ్నించిన ఆకేపోగు ప్రభాకర్



- మాటలు కట్టిపెట్టి రోడ్లు వేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున నిరసన చేపడతాం
- ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం ఇస్తామన్న టీడీపీ బృందం

కొడుమూరు (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళు గడుస్తున్న రోడ్లు వేయడం పక్కన పెడితే , కనీసం గుంతలు కూడా పూడ్చలేని అసమర్ధ ప్రభుత్వం అధికారంలో ఉందని కొడుమూరు నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి అకేపోగు ప్రభాకర్ నియోజకవర్గ ఎమ్మెల్యేని ప్రశ్నించారు. నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి సీ. బెలగల్ మండల పరిధిలోని కొత్తకోట నుంచి గుండ్రేవుల వరకు ఉన్న రోడ్డును మండల కన్వీనర్ గోవింద్ గౌడ్, టీడీపీ బృందంతో కలిసి పరిశీలించడం జరిగింది. అనంతరం ఇంచార్జి మాట్లాడుతూ కొత్తకోట నుంచి గుండ్రేవుల వరకు రోడ్డు అధ్వానంగా తయారయిందని ఈ రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని రోడ్లు సరిగ్గా లేక బస్సు సౌకర్యం ఆపేయడంతో స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీనివల్ల స్కూలు కూడా మానేయడం జరిగిందని తెలిపాడు. అలాగే కొన్ని రోజుల కిందట ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తి సరైన సమయానికి హాస్పటల్‌కి వెళ్లలేక చనిపోవడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ మాటలు మాత్రమే చెప్తున్నారని, రోడ్లు మాత్రం వేయడం లేదని రంగాపురం గ్రామానికి చెందిన స్థానిక జడ్పిటిసి నిధులతో కనీసం రోడ్డు వేయలేదని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాటలు కట్టిపెట్టి రోడ్డు వేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున నిరసన తెలపడం జరుగుతుందని దీనిపై అర్ అండ్ బి అధికారులకు కూడా వినతిపత్రం ఇస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, అయ్య స్వామి, గిడ్డయ్య గౌడ్, రాజశేఖర్,టీసప్ప, తాతయ్య, శ్రీనివాసులు, రామకృష్ణ, మహేష్ ,వానలయ్య , బుడ్డన్నా, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## గుడిమెట్ల ప్రజల దాహార్తిని తీర్చిన సౌమ్య

- మూడు రోజులుగా ఇంటింటికి తాగునీరు అందజేత
- ప్రతిపక్షమైనా అధికార పక్షమైనా ప్రజల పక్షానే టీడీపీ



చందర్లపాడు (చైతన్యరథం) : గుడిమెట్ల గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా గ్రామస్తులకు తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో మూడవ రోజు సైతం ఇంటింటికి త్రాగునీరును అందజేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పది రోజులుగా త్రాగునీరు లేక గుడిమెట్ల గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకొని శనివారం నాడు గ్రామంలో పర్యటించిన ఆమె పక్కనే కృష్ణా నది ఉన్న ఇంటింటికి తాగడానికి గుక్కెడు నీళ్లు లేని పరిస్థితి..ఏంటి మాకు ఈ దుస్థితి అని ఆమె వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదేమి ఖర్మ మాకు అంటూ తంగిరాల సౌమ్యకి గ్రామస్తులు వారి గోడును వెళ్లబోసుకున్నారు. తక్షణమే మంచినీటిని ట్యాంకర్ల ద్వారా అందజేస్తామని హామీ ఇచ్చి స్థానిక తెదేపా శ్రేణులకు ఆదేశాలు ఇచ్చారు. యుద్ధ ప్రాతిపదికన గత మూడు రోజులుగా గ్రామస్తులకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి తెదేపా శ్రేణులు అందజేస్తున్నారు. ఇంత జరుగుతున్నా స్పందించని అధికారులు, నిస్సహాయ స్థితిలో పాలకులు నది ఒడ్డు పక్కన ఉంటున్న గ్రామస్తులకు గుక్కెడు నీళ్లు అందించలేని అసమర్ధ, దద్దమ్మ ప్రభుత్వమని, ప్రతిపక్షమైనా అధికార పక్షమైనా ప్రజల పక్షానే తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా టీడీపీ ఎప్పుడూ ఉంటుంది

- ఎం.ఎం కొండయ్య

చీరాల (చైతన్యరథం) : పార్టీ పటిష్ఠతకు కృషి చేసే కార్యకర్తలకు అండగా టీడీపీ ఎప్పుడూ ఉంటుందని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం.ఎం కొండయ్య అన్నారు. మంగళవారం వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ రావూరుపేటలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరతుని వెంకటేశ్వర్లు మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన కొండయ్య రూ.10000 ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ప్రత్తిపాటి భాస్కరరావు, వెంగళ భరత్, ఒలుకుల అయ్యప్ప, దుర్గారావు, బుత్తి కుమార్, తెలప్రోలు నాగేశ్వరావు, జనార్ధన్‌రావు, నరాల తిరుపతి రాయుడు, దగ్గుబాటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో విజయానికి నాంది పలకాలి

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదు
- మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం): వైసీపీ అరాచకాలు, దుర్మార్గాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటానికి తెలుగుదేశం పార్టీ విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మోపిదేవిలో డాక్టర్ మండవ సాయి ప్రాంగణంలో మండల స్థాయి టీడీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలు వివరించి తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది పలకాలన్నారు. పార్టీ పదవులు పొంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదంటూ బుద్ధప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లిఖార్జునరావు, సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, తెలుగు యువత అధ్యక్షుడు విస్సంశెట్టి రాజా, మురాల సుబ్బారావు, మహిళా నాయకురా లు మోర్ల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి జనార్దన్‌కు మండల టీడీపీ సమకూర్చిన రూ.11 వేల ఆర్థిక సాయాన్ని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ సోమవారం అందజేశారు.

## మహాశక్తితో మహిళలకు వరాలు

- ఇందిరమ్మ కాలనీ 1వ వార్డులో మహాశక్తి ప్రచారం
- టీడీపీ మద్దతు ఇవ్వండి జీవితాలు మెరుగుపరచుకోండి



- తెలుగు మహిళలు

హిందూపురం (చైతన్యరథం) : శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగు మహిళ అధ్వర్యంలో బుధవారం మహాశక్తి ప్రచారం ఇందిరమ్మ కాలనీ 1వ వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. వచ్చి ఎన్నికల్లో టీడిపి మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి గురించి అవగాహన కల్పించారు. మహాశక్తి ద్వారా కలిగే అనేక ప్రయోజనాలను మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద కమ్మవారి పల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

- ప్రజలకు అవగాహన కల్పించిన టీడీపీ నేతలు



పుట్టపర్తి (చైతన్యరథం) : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి నగర మున్సిపాలిటీ పరిధి పెద్ద కమ్మవారి పల్లి 20వ వార్డు నందు భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు గ్యారెంటీలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథయాత్ర ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఆయన మాట్లాడుతూ... టీడీపీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీలోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఏడాదికి 1,22,000/- అందబోతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ ఫ్లోర్ లీడర్ 20వ వార్డ్ కౌన్సిలర్ రత్నప్ప చౌదరి, తెలుగు యువత మాదినేని మురళి, 6వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు, వేణు, హనుమంతు, వెంకట్రా యుడు, ఊరివాకిలి వెంకటేశు, గుట్ట కింద వెంకట్రాముడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్,పార్లమెంట్ కార్య దర్శి మాధవి,

### యవగళం పాదయాత్ర

# బస ఏర్పాట్లను పరిశీలించిన కన్నా లక్ష్మీనారాయణ

- ఏర్పాట్లలో ఏలోటు రాకూడదని శ్రేణులకు సూచన
- లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు



సత్తెనపల్లి (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నేడు నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం కొండమూడులో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పరిశీలించారు. కొండమూడులో బస ప్రాంతం, భోజన ఏర్పాట్ల ప్రదేశాన్ని లక్ష్మీనారాయణ పరిశీలించి.... చేపట్టాల్సిన పనులపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లలో ఏలోటు రాకూడదని లోకేష్ యాత్ర నియోజకవర్గంలో పూర్తియ్యే వరకు శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న లక్ష్మితో పాటు యువగళం పాదయాత్ర ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఎం. ఉగ్ర నరసింహారెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ నేతలు, రాజుపాలెం మండల నాయకులు, పాదయాత్ర కమిటీల పరిశీలకులు పలువురు పాల్గొన్నారు.

# దేవదత్ గెలుపును ఆకాంక్షిస్తూ క్రిష్టియన్ సెల్ సమావేశం



- ప్రత్యేక ప్రార్థనలతో ఆశీర్వదించిన క్రైస్తవ సంఘ కాపరులు, క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు

తిరువూరు (చైతన్యరథం) : గతంలో ఎన్నడూ చూడని విధంగా తిరువూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు కనివిని ఎరుగని రీతిలో క్రిస్టియన్ మైనారిటీ సభ్యులు, దైవ బోధకులు ముక్తకంఠంతో తిరువూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేవదత్‌ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో దేవదత్ మాట్లాడుతూ.. ఈ అబద్దాలు కోరు జగన్ వల్ల ఏ ఒక్క వర్గ ప్రజలు కూడా సంతృప్తిగా లేరని పాస్టర్లకు ఈనెల 5 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఈరోజుకి వాటి ఊసే లేకుండా చేశారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుఅధికారంలో ఉన్నప్పుడు పాస్టర్లకు, క్రిస్టియన్ మైనారిటీలకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చేవారు అంతేకాకుండా కొత్తగా నిర్మించే దేవాలయాలకు నిధులను మంజూరు చేసేవారు ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఆయన తెలిపారు. రాష్ట్రం లోనే మొట్టమొదటిసారిగా టీడీపీ నుంచి క్రిస్టియన్ మైనారిటీలను జడ్పిటిసి సభ్యులుగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న ప్రతి దేవాలయానికి ఒక లక్ష రూపాయలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. తాను రాజకీయాలలో క్రియాశీలకంగా లేని కాలంలో 2014 - 2019 తెలుగుదేశం పార్టీ సహకారంతో కొత్తగా నిర్మించే దేవాలయాలకు 3 లక్షల రూపాయలు అందించామని ఈ సందర్భంగా తెలియజేశారు. తిరువూరు నియోజకవర్గం నుండి తాను గెలుపొంది, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత క్రిస్టియన్ మైనార్టీ సభ్యులకు తాను నిరంతరం అందుబాటులో ఉండి వారికి తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటే స్వామి దాసు , టిడిపి క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు తేళ్ళ పుష్ప రాజు, కృష్ణాజిల్లా పార్లమెంట్ అధ్యక్షులు మోహన్ రావు, టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డివిడి బోస్ బాబు గారు టిడిపి క్రిస్టియన్ రాష్ట్ర సెక్రెటరీ నీలం సుసైన్దేవ్ కుమార్ వివిధ హోదాల్లో ఉన్న క్రైస్తవ సంఘ కాపరులు మరియు నాయకులు పాల్గొన్నారు. తిరువూరు మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, ఏ కొండూరు మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి, తిరువూరు మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి, గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి, తిరువూరు టౌన్ పార్టీ అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేష్, విస్సన్నపేట మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసం మునియ, ఏ.కొండూరు మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజ్, తెలుగుదేశం పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమన కరుణాకరరెడ్డిని టీటీడీ చైర్మన్‌గా నియమించడం దారుణం

- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితినే ఈమని సూర్యనారాయణ



విజయవాడ (చైతన్యరథం) : ఆధ్యాత్మిక కేంద్రమైన కలియుగ వైకుంఠం తిరుమల పుణ్య క్షేత్రం కు క్రైస్తవ మత విశ్వాసం కలిగి కుటుంబ కార్యక్రమాలలో క్రైస్తవ సంప్రదాయాలు పాటించే భూమన కరుణాకరరెడ్డిని తిరుమల తిరుపతి దేవస్థాన పాలక వర్గ చైర్మన్ గా జగన్ రెడ్డి ప్రభుత్వము నియమించటం హిందువుల మనో భావాలు తీవ్ర ఆవేదన చెందాయని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ మెంబర్ ఈమని సూర్య నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో గతంలో కూడా తిరుమల తిరుపతి దేవస్థానంపై అన్యమత ప్రచారాలు జరిగాయని, జగన్‌రెడ్డికి హిందూ సాంప్రదాయం అంటే గౌరవం లేదన్నారు. జగన్‌రెడ్డి పాలనలో గత నాలుగు సంవత్సరాలుగా దేవాలయ భూముల అన్యాక్రాంతం జరిగాయని, పవిత్ర దేవస్థానంలో రాజకీయ కార్యక్రమాలకు నిలయంగా మార్చారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వము ఈ నియామక ఉత్తర్వుని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 400 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్

- శ్రీరామ్ తాతయ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహాయజ్ఞం
- క్యాంటీన్‌లో 829 మందికి భోజనం అందజేత



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 400 రోజులుగా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్‌లో అన్నదాన మహాయజ్ఞం జరుగుతుంది. టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 400వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు,అభాగ్యులు,విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు,ఈరోజు అన్న క్యాంటీన్లో 829 మంది కడుపునిండా భోజనం చేశారు. వత్సవాయి మండలం పాత వేమవరం గ్రామ వాస్తవ్యులు కందుల మధుబాబు పేరున వారి తల్లి కందుల సామ్రాజ్యం, వారి తమ్ముళ్ళు కళ్యాణం అనంతరామయ్య, వెంకట్రావు అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు

ఈ అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, కొరారు రాంబాబు, నంబూరి శ్రీనివాసరావు, నందమూరి శ్రీనివాసరావు, కళ్యాణం మురళి, జొన్నలగడ్డ రామారావు, యానాల గోపీచంద్, కళ్యాణం అనంతరామయ్య, కళ్యాణం వెంకట్రావు అధ్వర్యంలో ప్రారంభించారు.

## తెలుగు గంగ ఆయకట్టు వరకు ఉన్న కాలువను పరిశీలించిన భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం): తెలుగు గంగ ఆయకట్టు క్రింద ఉన్న రైతులు అందరూ సాగునీరు లేక పడుతున్న ఇబ్బందుల విషయమై, భూమా అఖిలప్రియ ని కలిసి సమస్యలు చెప్పుకోవడం జరిగింది. అందుకుగాను రైతుల సమస్యల పరిష్కారము కొరకు గాజులపల్లె నుండి రుద్రవరం వరకు తెలుగు గంగ ఆయకట్టు వరకు మన భూమా అఖిల ప్రియ రైతులతో కలసి కాలువను పరిశీలించడం జరిగింది. అనంతరం రుద్రవరం లోని శ్రీ గుట్టకొండ నరసింహా స్వామి దేవాలయము నందు రైతులతో కలిసి భూమా అఖిలప్రియ భోజనం చేయడం జరిగింది.

## టీడీపీతోనే సమాజంలో మహిళలకు రక్షణ, గుర్తింపు

- మహాశక్తి కార్యక్రమంపై గుంటూరులో తెలుగు మహిళల ప్రచారం



గుంటూరు (చైతన్యరథం) : టీడీపీతోనే సమాజంలో మహిళలకు రక్షణ, గుర్తింపు ఉంటుందని, మహాశక్తి పథకాలు మహిళలకు ఎంతో ఉపయోగపడతాయని తెలుగు మహిళలు వ్యాఖ్యానించారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆదేశాల మేరకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి అధ్వర్యంలో 19వ డివిజన్లో ఇంటింటికి తిరిగి మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తుకి గ్యారంటీలో ప్రకటించిన మహాశక్తిలోని పథకాలను మహిళలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళలకు రక్షణ ఉంటుందని, రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నా వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, అలానే తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15,000 రూపాయలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కూచిపూడి విజయ, రాళ్లబండి రామరాజు, గంటా మౌలిక, రమణమ్మ, విజయలక్ష్మి, నేపాక పద్మ, మణికుమారి, ప్రమీల, శోభారాణి, కరీమున్నీసా, బుజ్జి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఒక్క చాన్స్ అని గద్దెనెక్కి ప్రజలకు నరకం చూపిస్తున్న జగన్ : గన్ని



ఉంగుటూరు (చైతన్యరథం): ఒక్క చాన్స్ అని గద్దెనెక్కి జగన్ ప్రజలకు నరకం చూపిస్తున్నాడని, ప్రజలు ఇంకో చాన్స్ఇచ్చే ప్రసక్తే లేదని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. మండల తెలుగుదేశంపార్టీ నేతృత్వంలో క్లస్టర్ 4 పరిధిలో కాగుపాడు గ్రామంలో కడియాల రవిశంకర్ నాయకత్వంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. అప్పు తీలేనిదే పథకాలు ఇవ్వలేని జగన్. సంపద సృష్టించి పథకాలు ఇవ్వగల సమర్థుడు చంద్రబాబు. మహానాడులో ప్రకటించిన వరాలకు జగన్ లాగ కటింగ్‌లు ఉండవన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తు గారెంటీ మానిఫెస్టో ప్రకారం ప్రతి కుటుంబానికి ఏడాదికి గరిష్టంగా రూ. 1,22,000 లబ్ది చేకూరుతుందని మహిళలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో తెదేపా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్‌లు, ఎంపిటిసిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కమిటీ సభ్యులు మండల మహిళా కమిటీ సభ్యులు, వివిధ హెూదాలలో ఉన్న టీడీపీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్ రజక చైతన్య సేవా సంస్థ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించిన బొండా ఉమ

- బీసీలకు అండగా ఉండి, కులాల వారీగా కమిటీలను నియమిస్తున్నాం
- 2014 నుండి 2019 వరకు కులవృత్తులు చేసుకునే వారికి స్వర్ణయుగం
- బీసీ ఆడబిడ్డల పెళ్ళికి లక్ష రుపాయలు పెళ్ళి కానుక ఇచ్చాం
- జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారంటున్న ప్రజలు



విజయవాడ (చైతన్యరథం) : మొగల్రాజపురం లోని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమ మహేశ్వర ఇంటి వద్ద 25వ డివిజన్ రజక చైతన్య సేవా సంస్థ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ రజక సేవా సంస్థ కమిటీ అధ్యక్షులుగా ఓలేటి సీతయ్య, ఉపాధ్యక్షులుగా కుసుమ రాజు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా అన్నాబత్తుల వెంకటేశ్వరరావు ను నియమించి వారిని బొండా ఉమ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనాటి నుండి బీసీలకు వెన్నుదండిగా ఉంటూ కులాల వారీగా సాధికారక కమిటీలు నియమిస్తూ ఉన్నామని రాష్ట్రవ్యాప్తంగా అన్ని బీసీ వర్గాలకు అండగా ఉండే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు చేపడతున్నదని తన సమక్షంలో రజక సేవ సంస్థను ప్రకటించడం చాలా సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెంట్రల్ నియోజకవర్గంలో బీసీ వర్గాలకు 2014 నుండి 2019 కాలంలో ఒక స్వర్ణ యుగం లాగా ఉండేదని అనాడు కులవృత్తులు చేసుకునే వారికి ఆదరణ పథకం ద్వారా అన్ని రకాలుగా తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉండి రజకులకు అయితే ఇస్త్రీ పెట్టెలు, వాషింగ్ మిషన్లు, ఇస్త్రీ బండ్లు అలాగే డ్రై క్లీనింగ్ నడుపుకునే వారికి కావలసినవి అన్నీ కూడా సమకూర్చి అందించామని ఆయన తెలియజేశారు. బీసీ సామాజిక వర్గంలో ఉన్నటు వంటి ప్రతి కులానికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు లక్ష రూపాయలు ప్రభుత్వం నుంచి వచ్చే వారం అని ఇంకో లక్ష రూపాయలని లోన్ గా కూడా ఇప్పించే వారమని అలానే వారి వారి సొసైటీల ద్వారా వారికి లోన్లు కూడా ఇప్పించే వారమని ధోబీ దుకాణాలు కూడా కట్టించామని, వాటితో పాటు వారికి ఏదైనా సమస్య ఎదురైతే వాటిని కూడా తీర్చడం వంటివి చేసి రజక సామాజిక వర్గంలో బీసీల ఆడపిల్లకు పెళ్లి చేసుకోవాలంటే లక్ష రూపాయలు పెళ్లి కానుకగా ఇచ్చేవారమని గుర్తు చేశారు. రజకుల కోసం కళ్యాణ మండపం కట్టిస్తే దానిని కూడా ఆక్రమించుకున్నటువంటి దుర్మార్గమైనటు వంటి ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని, ఉన్న కళ్యాణ మండపాన్ని చెడగొట్టి కొత్తవి కట్టిస్తామని నమ్మబలికి అది కూడా చేయకుండా వదిలేసినటువంటి ప్రభుత్వం ఈ వైసీపీ అని దానిమీద కూడా తెలుగుదేశం పార్టీ తరఫున పోరాటం చేస్తున్నామని అన్నారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి మోసపోయామని చెప్పి అందరూ కూడా చాలా బాధపడుతూ ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని బొండా ఉమా తెలియజేశారు.

అలాగే రజక సోదరీ సోదరీమణుల కోసం కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ కేశినేని శివనాథ్ చిన్ని సహకారంతో సెంట్రల్ నియోజకవర్గంలోని రజక సోదరీ సోదరీ మణులకు ఇస్త్రీ పెట్టెలు పంపిణీ కార్యక్ర మం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించ బోతున్నామని బోండా ఉమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిరి సింహాచలం, ఘంటా కృష్ణమోహన్, మాచర్ల గోపీనాథ్, సత్యవాడ రాము,గోనిల వీరబాబు, కొయ్యపు అప్పన్న, కుసుమరాజు నాగేశ్వరరావు, నాగవరపు నరసింహ రావు, కుసుమరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల్లో సంతోషం లేదు : ముద్దరబోయిన



- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి హాజరైన ముద్దరబోయిన
- సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన జగన్
- వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు కూడా తిప్పలు

నూజివీడు (చైతన్యరథం) : వైసీపీ పాలనలో అప్పులు తిప్పలు తప్ప రాష్ట్ర ప్రజల్లో సంతోషం అనేది కానరావడం లేదని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం కొర్లగుంట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముద్దరబోయిన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైయస్ జగన్ ఏ ముహూర్తానా ముఖ్యమంత్రి అయ్యాడో కానీ సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. ఇక ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడంతో వారు తమ కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర విభజన 16 వేల కోట్ల రూపాయలు ఆర్థిక లోటులోనూ టీడీపీ ప్రభుత్వంలో ఏనాడు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగుల జీతాలను అలస్యం చేయలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంక్షేమం పేరుతో ఉద్యోగులు దాచుకున్న డబ్బులను సైతం వాడేసుకున్నారని ఫలితంగా అటు జీతాలు రాక ఇటు అప్పులు పుట్టక ఉద్యోగులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ప్రజలందరికీ మేలు చేసేలా తెలుగుదేశం పార్టీ అధినేత మేనిఫెస్టోను రూపొందించడంతో వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుడుతోందన్నారు. కానీ వాస్తవం వైసీపీ నాయకులకు తెలుసని బయటకు చెప్పుకోలేక పోయినా మనసులో ఈ ప్రభుత్వం దిగిపోతే బాగుంటుందని వారు అనుకుంటున్నారన్నారు. రైతులకు సంవత్సరానికి 20,000 అన్నదాత పథకం కింద ఇస్తానని చంద్రబాబు మేనిఫెస్టోలో హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ముసునూరు మండల ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్యా, గ్రామ ప్రధాన కార్యదర్శి అవుల బాబురావు, గ్రామ నాయకులు పొట్లూరి మహేంద్ర, కోట రాంబాబు, నక్కన బోయిన సూరయ్య నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘు బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీతరావు, మెదరమెట్ల సురేంద్ర,ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్ , తుమ్మల ఆదినారాయణ, నూజివీడు మండలం క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ (నాని) దేవినేని కిషోర్, నూజివీడు ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ తాళం వెంకటేశ్వరావు మరియు నియోజకవర్గ మండల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగించేందుకు కేశినేని ఫౌండేషన్

- ఎప్పుడూ ముందుంటుందన్న టీడీపీ నేత కేశినేని చిన్ని



విజయవాడ (చైతన్యరథం) : పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నది ఎన్టీఆర్ ఆశయమని టీడీపీ నేత కేశినేని చిన్ని అన్నారు. మంగళవారం కృష్ణలంక ఐస్ ఫ్యాక్టరీ వద్ద కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచిత మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి కేశినేని చిన్ని ప్రారంభించారు. మెడికల్ క్యాంపుకు పెద్దఎత్తున పేదప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ.. చంద్రబాబు అధ్వర్యంలో ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగించేందుకు కేశినేని ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కేశినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులకు విశేష స్పందన అందుతోందన్నారు. ముఖ్యంగా పేద ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి మెడికల్ క్యాంపు సేవలు సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## 'నీట్ పరీక్షను ఏటా రెండుసార్లు నిర్వహించే ప్రతిపాదనేదీ లేదు' కేంద్ర మంత్రి

- లోక్ సభలో ఎంపీ గల్లా జయదేవ్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన విద్యాశాఖ సహాయమంత్రి సుభాష్ సర్కార్




న్యూఢిల్లీ : నీట్ పరీక్షను ఏటా రెండుసార్లు నిర్వహించే ప్రతిపాదనేదీ లేదని జాతీయ మెడికల్ కమిషన్ తేల్చి చెప్పినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ సహాయమంత్రి సుభాష్ సర్కార్ బదులిస్తూ.. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పదేళ్లలో మూడు రెట్లు పెరిగిందన్నారు. 2014లో 6,58,040 మంది విద్యార్థులు నీట్‌కు హాజరయ్యారు. 2023లో దాదాపు 20,38,597 మంది పరీక్ష రాశారు. 2019-23 మధ్యకాలంలో ఏపీకి చెందిన విద్యార్థులు 2,89,272 మంది, తెలంగాణ నుంచి 2,72,172 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాసినట్లు వెల్లడించారు.

# సోషల్ మీడియాలో దూసుకుపోతున్న ప్రధాని మోడీ.. రాహుల్ ఎక్కడ..?

- ప్రధాని మోదీ వీడియోల కంటే రాహుల్ గాంధీ వీడియోలనే ప్రజలు ఎక్కువగా వీక్షిస్తున్నారంటూ కాంగ్రెస్
- ప్రపంచ నాయకుడిగా మారిన ప్రధాని మోదీ



ఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ కంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకే సోషల్ మీడియాలో ఎక్కువ ఆదరణ లభిస్తోందని హస్తం పార్టీ అంటోంది. ఈ నేపథ్యంలోనే యూట్యూబ్‌లో ప్రధాని మోదీ వీడియోల కంటే రాహుల్ గాంధీ వీడియోలనే ప్రజలు ఎక్కువగా వీక్షిస్తున్నారంటూ కాంగ్రెస్ ఉదాహరిస్తోంది. అయితే అటు రాజకీయాలు అయినా, సోషల్ మీడియా అయినా ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ ఏ విధమైన పోటీ కాదని.. రాహుల్‌ని ప్రధానితో పోల్చకుండా ముందుకు సాగితేనే కాంగ్రెస్ మరింత మెరుగ్గా ఉంటుందన్న వాదన కూడా లేకపోలేదు. ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ప్రధాని మోదీ ప్రపంచ నాయకుడిగా మారిపోయారని, అగ్రదేశాల్లోని పాలకులే మోదీకి ఫాలోవర్లంటూ నివేదికలు చెబుతున్నాయి. ట్విట్టర్‌నే ఉదాహరణగా తీసుకుంటే ప్రధాని మోదీకి 9.8 కోట్ల మంది ఫాలోవర్లు, ప్రపంచదేశాల్లో అగ్రదేశంగా పేరుపొందిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కి కేవలం 3.7 కోట్ల మంది ఫాలోవర్లు మాత్రమే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ తర్వాత అత్యధికంగా ట్విట్టర్ ఫాలోవర్లు కలిగిన రాజకీయ నేతగా తర్వాతి స్థానాల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా(3.3 కోట్లు), ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత-ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్(2.7 కోట్లు), యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్(2.5 కోట్లు) ఉన్నారు. వీరందరి తర్వాత రాహుల్ గాంధీ 2.4 కోట్ల మంది ఫాలోవర్లతో ఐదో స్థానంలో నిలిచారు.

ఈ క్రమంలో ప్రధాని మోదీ కంటే రాహుల్ గాంధీకి ఆదరణ పెరుగుతోందని కాంగ్రెస్ అనుకోవడం హాస్యాస్పదంగా ఉందంటూ సోషల్ మీడియాలో లెక్కలు చెబుతున్నాయని అధికార బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

## దొంగల భయంతో టమాటా తోటకు సీసీ కెమెరాలు..

- ధర పెరుగుదలతో టమాటా దొంగతనాలు
- పంట పొలాల్లో రాత్రిళ్లు రైతులు కాపలా
- ఏకంగా సీసీటీవీ కెమెరాలు పెట్టించిన రైతు

మహారాష్ట్ర : గత రెండు నెలల నుంచి రోజు రోజుకూ ధర కొండెక్కి కూర్చుంటోంది. జూన్ నెల ప్రారంభంలో కిలో రూ.30లోపు ఉన్న టమాటా.. ఆ నెల రెండో వారం నుంచి పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం డబుల్ సెంచరీ దాటేయడంతో టమాటా కొనే ఆలోచనను సామాన్యులు విరమించుకుంటున్నారు. ధరలకు రెక్కలు రావడంతో దేశంలోని పలుచోట్ల టమాటా దొంగతనం ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో టామాటా ధరలపైనే చర్చలు జరుగుతున్నాయి. మహారాష్ట్ర, ఏపీ, కర్ణాటకల్లో అధికంగా టమాటా ఉత్పత్తి జరుగుతోంది.

టమాటాలతో వెళ్తోన్న ట్రక్కులు మిస్సింగ్, పొలాల్లోకి చొరబడి పంటను ఎత్తుకెళ్లడం వంటివి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ రైతు తెలివిగా వ్యవహరించాడు. తనకు అలాంటి పరిస్థితి రాకుండా టమాటా సాగుచేస్తోన్న పొలంలో ఏకంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాడు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాకు చెందిన శరద్ రావత్ అనే రైతు.. తన పొలంలో టమాటాలను దొంగలు ఎత్తుకెళ్లకుండా రక్షణగా సీసీ కెమెరాలతో నిఘా పెట్టాడు. టమాటా ధరలు రికార్డుస్థాయికి చేరడంతో చాలా చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయని, అందుకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశానని రావత్ తెలిపారు. ఇందుకోసం రూ. 22 వేలు ఖర్చయ్యిందని ఆయన పేర్కొన్నాడు.

ప్రస్తుతం మహారాష్ట్రలో కిలో టమాటా రూ.160గా ఉంది. దేశంలో టమాటాలు చోరీకి గురవుతున్న విషయం తెలిసిందే.



సోమవారం కర్ణాటకలోని కోలారు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు టమాటాల లోడుతో వెళ్తోన్న ట్రక్ అదృశ్యమైంది. అందులో సుమారు రూ. 21 లక్షల విలువైన టమాటాలు ఉన్నాయి. మరో ఘటనలో ఝార్ఖండ్ కూరగాయల మార్కెట్‌లో 40 కిలోల టమాటాలను దొంగిలించారు. ఒక్క టమాటాయే కాదు కూరగాయలు ధరలన్నీ మండిపోతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుడి వంటింటి బడ్జెట్ రెండింతలు పెరిగిపోయింది. ఇక, కొనేవాళ్లు కరువై ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లోని కూరగాయలు వ్యాపారులు లబోదిబోమంటున్నారు. టమాటా ధర చాలా ఎక్కువగా ఉందని, అందుకే వాటిని కొనే సాహసం చేయడం లేదని ఓ వ్యాపారి వాపోయాడు. ఇక, నెల రోజుల్లో రీటెయిల్ ధరలు 300 శాతం మేర పెరిగాయి.

ప్రభుత్వం కొంత ఉపశమనం కలిగించినా.. అవేమీ సామాన్యులకు ఊరట కలిగించడం లేదు. గతవారం తగ్గినట్టే తగ్గిన టమాటా.. మళ్లీ రూ.200కు చేరింది. ఆగస్టు 1 నాటికి కిలో టమాటా సగటు ధర రూ.120 ఉండగా.. కేవలం వారం రోజుల్లోనే ఇది రూ.132.5కి చేరడం గమనార్హం.

## మణిపూర్ మండుతుంటే విదేశీ పర్యటనలో మోదీ బిజీ..

- పార్లమెంటుకు మోదీ రావాలని ప్రజలు ఎన్నుకుంటే రావడానికి అభ్యంతరం ఏంటీ?
- లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా టీఎంసీ ఎంపీ సౌగత రాయ్



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో మంగళవారం అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ సర్కార్‌పై విపక్షం విరుచుకుపడింది. మణిపూర్ అల్లర్లతో అట్టుడుకుతుంటే ప్రధాని విదేశీ పర్యటనకు ఎందుకు వెళ్లారని టీఎంసీ నిలదీసింది. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా టీఎంసీ ఎంపీ సౌగత రాయ్ మాట్లాడుతూ.. తాను బీబీసీ డాక్యుమెంటరీ, గుజరాత్ అల్లర్ల గురించి మాట్లాడబోనని, బెంగాల్ ఎన్నికల్లో ఓటమి తర్వాత తమ రాష్ట్రానికి కేంద్రం నిధులను నిలిపివేసిందని దుయ్యబట్టారు. బెంగాల్‌కు కేంద్రం పలుమార్లు ప్రతినిధి బృందాలను పంపిందని, కానీ మణిపూర్‌కు ఒక్క ప్రతినిధి బృందాన్నీ పంపలేదని ఆరోపించారు. భారత్‌ను ప్రేమించేవారెవరైనా మోదీని ద్వేషిస్తారన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే మణిపూర్ ఘటనలను మాటమాత్రంగానూ ప్రస్తావించలేదని అన్నారు.

డీఎంకే ఎంపీ టీఆర్ బాలు మాట్లాడుతూ.. పార్లమెంట్‌కు రావాలని ప్రజలు మోదీని ఎన్నుకుంటే సభకు వచ్చేందుకు ఆయనకు అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితి దిగజారితే ఐరోపా, బ్రిటిష్ పార్లమెంట్‌లు ఆందోళన వ్యక్తం చేసినా మోదీ సర్కార్ మౌనం దాల్చిందని అన్నారు. మణిపూర్ అల్లర్లలో ఏకంగా 163 మంది మరణిస్తే ప్రధాని నోరుమెదపలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నెలకొన్న పరిస్థితి తరహాలోనే మణిపూర్‌లోనూ మెజారిటీ వర్సెస్ మైనారిటీ అన్నట్టుగా పరిస్థితులు నెలకొన్నాయని డీఎంకే ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు.

## దేశంలో మరో కొత్త కరోనా వేరియంట్.. లక్షణాలు ఇవే..

మహారాష్ట్ర : కరోనా మహమ్మారి అంతరించి పోయిందనే లోపు దేశంలో మరో కొత్త వేరియంట్ ఆందోళనకు గురి చేస్తోంది. కరోనా వైరస్ మహారాష్ట్రలో మరోసారి ఊపందుకుంది. రాష్ట్రంలో మరోసారి కరోనా రోగుల సంఖ్య స్వల్పంగా పెరిగింది. దీనితో పాటు, కరోనా ఓమిక్రాన్ ఈజీ .5.1 కొత్త వేరియంట్ కూడా గుర్తించారు నిపుణులు.

దేశంలోనే తొలిసారిగా ఈ వేరియంట్‌కు చెందిన ఓ రోగిని గుర్తించారు. బీజే మెడికల్ కాలేజీ సీనియర్ రీసెర్చర్, మహారాష్ట్ర జీనోమ్ సీక్వెన్సింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్ కర్య్టే ప్రకారం.. ఓమిక్రాన్ ఈజీ.5.1 వేరియంట్ మేలో గుర్తించినట్లు ఆయన చెప్పారు. అయితే దీని తరువాత జూన్, జూలై నెలలో ఈ వేరియంట్ రోగుల సంఖ్య ఎక్కువగా లేదని, గత



రెండు నెలల్లో రాష్ట్రంలో కేవలం ఎక్స్‌బీబీ-1.16, ఎక్స్‌బీబీ.2.3 వేరియంట్‌లు మాత్రమే గుర్తించామని పేర్కొన్నారు.

రాష్ట్ర ఆరోగ్య శాఖ సమాచారం ప్రకారం.. ఆగస్టు నెలలో కరోనా రోగుల సంఖ్య పెరిగింది. జూలై చివరి నాటికి, రాష్ట్రంలో క్రియాశీల కరోనా రోగుల సంఖ్య 70కి చేరుకుంది. అయితే ఆగస్టు 6న కరోనా రోగుల సంఖ్య 115గా తేలింది. సోమవారం నాడు మొత్తం యాక్టివ్ కరోనా రోగుల సంఖ్య 109. పెరుగుతున్న రోగుల సంఖ్యకు ఒమిక్రాన్ ఈజీ 5.1 వేరియంట్ కారణమని భావిస్తున్నారు. ఇంతకుముందు ఈ ఈజీ.5.1 వేరియంట్ ఇంగ్లాండ్‌లో ఆందోళన కలిగించింది. ఈ వైవిధ్యం కారణంగా, ఇంగ్లాండ్‌లో కరోనా రోగుల సంఖ్య వేగంగా పెరిగింది.

**కొత్త కరోనా లక్షణాలు :** కొత్త కరోనా వేరియంట్‌పై ఎలాంటి లక్షణాలు ఉంటాయన్నది శాస్త్రవేత్తలు గుర్తించారు. ఒమిక్రాన్ వేరియంట్‌లో జన్యు పరమైన మార్పులు ఉండటం కారణంగా కొత్త వేరియంట్ వస్తోందన్నారు. లక్షణాలను ముందస్తుగా గుర్తించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని




పరిశోధకులు సూచిస్తున్నారు. ఈ వేరియంట్ సోకిన వారిలో గత ఒమిక్రాన్ వేరియంట్ లక్షణాలే ఉంటాయని పరిశోధకులు పేర్కొంటున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌లో ముక్కు కారడం, అధికంగా తలనొప్పి ఉండటంతో పాటు గొంతు నొప్పి, ఎక్కువగా తుమ్ములు రావడం, బాడీ పెయిన్స్ వంటి లక్షణాలు ఉంటున్నాయని అన్నారు.

# శ్రీలంక పిల్లలకు నాణ్యమైన విద్య, పోషణ కోసం సచిన్ టెండూల్కర్ ఆట



**కొలంబో:** యునిసెఫ్ దక్షిణాసియా ప్రాంతీయ గుడ్‌విల్ అంబాసిడర్, సచిన్ టెండూల్కర్ తగినంత ఆహారం కోసం కష్టపడుతున్న పిల్లలతో సహా 3.9 మిలియన్ల శ్రీలంక ప్రజలకు సహాయం చేయడనాకి ప్రపంచ పిల్లల స్వచ్ఛంద సంస్థలో చేరారు. కోవిడ్-19 మహమ్మారి, 2022 ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రభావితమైన పిల్లలు, తల్లిదండ్రులను కలిసేందుకు టెండూల్కర్ శ్రీలంకలో సమావేశమయ్యారు. 2015లో యునిసెఫ్‌తో తన నిశ్చితార్థంలో భాగంగా, క్రికెటర్‌గా, 2015లో తన అంతకుముందు సందర్శనల సమయంలో శ్రీలంకతో అనుబంధించబడిన మధురమైన జ్ఞాపకాలను లెజెండ్ గుర్తు చేసుకున్నారు. సానుకూల మార్పు తీసుకురావడానికి అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఫీల్డ్ మిషన్ సమయంలో, అతను యునిసెఫ్ యొక్క కొనసాగుతున్న మధ్యాహ్న పాఠశాల భోజన కార్యక్రమం మద్దతుతో ఒక ప్రీ-స్కూల్‌ను సందర్శించారు. పిల్లలకు పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని అందించడంలో సహాయం చేశారు. అగస్టు 2022 నుండి, యునిసెఫ్ ఏజెన్సీ వారి మధ్యాహ్న భోజన కార్యక్రమం దేశవ్యాప్తంగా దాదాపు 1,400 పాఠశాలల్లో 50,000 మంది ప్రీ-స్కూల్ పిల్లలకు పోషకమైన భోజనాన్ని అందిస్తోంది. భోజన కార్యక్రమం ప్రీ-స్కూల్ హాజరును పెంచడానికి కూడా సహాయపడింది. "పిల్లలకు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి పోషకాలు అధికంగా ఉండే ఆహారం, నాణ్యమైన విద్య అవసరం. వారి విద్య, పోషకాహారంపై పెట్టుబడి పెట్టడం ద్వారా, మేము వారి భవిష్యత్తుపై మాత్రమే కాకుండా ప్రతి దేశం యొక్క భవిష్యత్తుపై కూడా పెట్టుబడి పెడుతున్నామని సచిన్ చెప్పారు. మరొక పాఠశాలలో, సచిన్ గ్రేడ్ ముగ్గురు పిల్లలకు బోధన, అభ్యాస కార్యకలాపాలను గమనించారు, అక్కడ చాలా మంది విద్యార్థులు పాఠశాలలో ఉండాలనే కోరికను, వారి కలలను అనుసరించారు. సచిన్ క్రికెట్ కోసం పిచ్‌పై సీనియర్ పాఠశాల విద్యార్థినులు, అబ్బాయిలతో కలిసిపోయాడు. నేను మాట్లాడిన పిల్లలు గొప్ప దృఢత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. మంచి భవిష్యత్తు కోసం వారి ఆశ బలంగానే ఉంది. మేము వారికి మద్దతు ఇవ్వడం కొనసాగించాలి, తద్వారా వారు తమ లక్ష్యాలను సాధిస్తారు అని టెండూల్కర్ జోడించారు. అతను తేయాకు తోటలలో నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన కుటుంబాలను కూడా సందర్శించాడు, వారి జీవితాలను బాగా అర్థం చేసుకున్నారు. ఆర్థిక పునరుద్ధరణకు మద్దతులో భాగంగా, 110,000 కంటే ఎక్కువ కుటుంబాలకు రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు వారి పిల్లలకు అవసరమైన పోషకమైన ఆహారాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రిని కొనుగోలు చేయడానికి యునిసెఫ్ నగదు అందించింది.



## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా లండన్‌లో శారీ వాకథాన్



**లండన్:** భారతదేశ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల నుంచి వందలాది మంది భారతీయ సంతతికి చెందిన మహిళలు చీరలు కట్టుకుని సెంట్రల్ లండన్ వీధుల్లో నడిచారు. బ్రిటీష్ ఉమెన్ ఇన్ శారీస్ గ్రూప్‌చే సమన్వయం చేయబడిన సారీ వాకథాన్ ట్రఫాల్గర్ స్క్వేర్ వద్ద వారి రంగుల కవాతును ప్రారంభించారు. డౌనింగ్ స్ట్రీట్ సమీపంలోని వైట్‌హాల్‌లో కొన్ని పాటలు-డ్యాన్స్ స్టాప్‌ల తర్వాత పార్లమెంటు స్క్వేర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ముగిసింది. గుజరాత్, రాజస్థాన్, జమ్మూకశ్మీర్, మధ్యప్రదేశ్, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు కిలోమీటరు పొడవునా దేశభక్తి నినాదాలు చేస్తూ జాతీయ గీతాలాపనతో తమ పాదయాత్రను ముగించారు.

ఈ ఉద్యమ రాయబారులుగా, కళాకారులు, చేనేత కార్మికులకు వెలుగుని తీసుకురావడంలో వారి ధరించిన కళను ఒక పీఠంపై ఉంచడంలో అపారమైన విజయాన్ని సాధించినందుకు కృతజ్ఞతతో తెలిపారు. ఇక్కడ ప్రతి ఒక్కరూ వారి గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని కలిగి ఉంటారు" అని డా. హేమ సంతోష్, కేరళ కోఆర్డినేటర్ తెలిపారు. కానీ మేము మరింత సాధించాలంటు, సహాయం అవసరమైన భారతదేశంలోని చేనేత క్లస్టర్‌లను గుర్తించి, వారికి మా మద్దతు ఇవ్వాలని మేము భావిస్తున్నామని అన్నారు. మన చేనేత వస్త్రాలు, వాటి చరిత్ర, దాని వెనుక ఉన్న కళ గురించి అందరికీ అవగాహన కల్పించాలని మేము భావిస్తున్నారు. మా ఈ శాంతియుత చీర వాకథాన్ దీనిని సాధ్యం చేయడానికి మరొక చొరవ, "అని ఆమె అన్నారు. 500 మందికి పైగా మహిళలు సంప్రదాయ బట్టలతో కవాతు చేస్తూ "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" వంటి నినాదాలు చేయడంతో పర్యాటకులు, చూపరుల దృష్టిని ఆకర్షించారు.



# అమెరికాలో హరికేన్ ముప్పుతో 2,600 విమానాలు రద్దు



**వాషింగ్టన్:** తీవ్రమైన తుఫానులు, వడగళ్ళు వచ్చే అవకాశం ఉన్నందున తూర్పు యునైటెడ్ స్టేట్స్‌లో వ్యాపారాలు కూడా మూసివేయబడ్డాయి. వాషింగ్టన్ విమానాశ్రయాల నుండి 102 విమానాలు సహా మొత్తం 2,600 అమెరికా విమానాలు రద్దు చేయబడ్డాయి. తీవ్రమైన వర్షం కారణంగా 7900 అమెరికా విమానాలు ఆలస్యం అయ్యాయి. ప్రతికూల వాతావరణం కారణంగా వాషింగ్టన్ డిసిలోని ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం సాధారణం కంటే ముందుగానే మూసివేయాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి. బలమైన గాలులు, మెరుపుల కారణంగా మేరీల్యాండ్, వర్జీనియాలో రెండు లక్షలకు పైగా గృహాలు, వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదనంగా, అట్లాంటిక్ రాష్ట్రాలు, యునైటెడ్ స్టేట్స్ యొక్క దక్షిణ భాగంలో ఎనిమిది లక్షల కంటే ఎక్కువ మంది వినియోగదారులు విద్యుత్ లేకుండా పోయారు. అదృష్టవశాత్తూ, రాజధానిలో పెద్దగా సమస్యలు లేవు. నేషనల్ వెదర్ సర్వీస్ ప్రకారం, అలబామా నుండి పశ్చిమ న్యూయార్క్ వరకు సుమారు 29.5 మిలియన్ల మంది ప్రజలు సోమవారం నాటి తుఫాను వల్ల ప్రభావితమయ్యారు. భారీ వర్షాల కారణంగా, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ న్యూయార్క్, వాషింగ్టన్, ఫిలడెల్ఫియా, అట్లాంటా వంటి విమానాశ్రయాల నుండి విమాన సేవలను నిలిపివేసింది. మ్యూజియంలు, లైబ్రరీలు, కొలనులు మరియు జాతీయ జంతుప్రదర్శనశాలలు కూడా కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించబడ్డాయి. కార్మికులు మూడు గంటల తర్వాత ఖాళీ చేయాలని అధికారులు తెలిపారు.

# రెండో ప్రపంచ యుద్ధ నాటి బాంబు గుర్తింపు

**13 వేల మంది తరలింపు**



**జర్మనీ:** జర్మనీలోని డ్యూసెల్‌డార్ఫ్‌లో రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబు కలకలం రేపింది. ఈ బాంబు ఒక టన్ను బరువు ఉంటుంది. నగరంలోని జూ సమీపంలో బాంబును గుర్తించారు. ఈ క్రమంలో అధికారులు వెంటనే 13,000 మంది నివాసితులను రెండవ ప్రపంచ యుద్ధం నాటి బాంబు కనుగొనబడిన తర్వాత తాత్కాలికంగా తమ ఇళ్లను విడిచిపెట్టమని కోరారు. ఆ ప్రాంతంలోని రోడ్లను మూసివేశారు. మరోవైపు ఈ బాంబును నిర్వీర్యం చేసేందుకు పోలీసులు, బాంబ్ స్క్వాడ్‌లు గాలింపు చర్యలు చేపట్టారు. 1940 - 1945 మధ్య, బ్రిటీష్, యూఎస్ వైమానిక దళాలు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఐరోపాపై 2.7 టన్నుల బాంబులను జారవిడిచాయి అని తెలిపారు. వీటిలో సగం బాంబులు జర్మనీపై వేశారని, మే 1945లో జర్మనీలోని నాజీ ప్రభుత్వం లొంగిపోయే సమయానికి దేశంలోని పారిశ్రామిక మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. డజన్ల కొద్దీ నగరాలు బూడిదగా మారాయి. హిట్లర్ ఏప్రిల్ 30, 1945న ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. మరోవైపు, డిసెంబర్ 2021 లో, మ్యూనిచ్ స్టేషన్ సమీపంలోని నిర్మాణ స్థలంలో రెండవ ప్రపంచ యుద్ధం బాంబు పేలింది. ఈ పేలుడులో నలుగురికి గాయాలయ్యాయి. 2017లో ఫ్రాంక్ ఫర్ట్‌లో 1.4 టన్నుల బరువున్న బాంబు దొరికింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతం నుంచి 65 వేల మందిని తరలించారు.

# 10 మంది భారతీయ మత్స్యకారులను అరెస్టు చేసిన శ్రీలంక

**కొలంబో:** భారతీయ మత్స్యకారుల కనీసం 10 మంది శ్రీలంక నావికాదళం పట్టుకుంది. వారి ట్రాలర్‌ను దేశం యొక్క ప్రాదేశిక జలాల్లో వేటాడినట్లు ఆరోపిస్తూ స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన ముల్లైతీవు జిల్లా అలంపిల్ పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. శ్రీలంక నావికాదళం అక్రమ చేపల వేట పద్ధతులను నిరోధించడానికి దాని సాధారణ కార్యకలాపాలలో భాగంగా, శ్రీలంక జలాల నుండి భారతీయ వేటగాళ్ళ ట్రాలర్‌లను వెంబడించడానికి సోమవారం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన మత్స్యకారులంతా తమిళనాడుకు చెందినవారు. నెల వ్యవధిలో ఇలాంటి ఘటన జరగడం ఇది మూడోది. జూలై 24న, శ్రీలంకలోని జాఫ్నా జిల్లాలోని డెల్ఫ్ ద్వీపం సమీపంలో రెండు ట్రాలర్‌లను స్వాధీనం చేసుకోవడంతో పాటు,




కనీసం తొమ్మిది మంది మత్స్యకారులను వేటాడటం కోసం అరెస్టు చేశారు. జూలై 8న అదే ప్రాంతంలో వేటాడటం కోసం 15 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేశారు. తరువాత వారిని విడుదల చేసి జూలై 27న చెన్నై చేరుకున్నారు అని చెప్పారు. సోమవారం విడుదల చేసిన శ్రీలంక నేవీ 93మంది భారతీయ మత్స్యకారులను, 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపింది. శ్రీలంక అధికారుల అదుపులో ఉన్న 19 మంది భారతీయ జాలర్లను తక్షణమే విడుదల చేసి స్వదేశానికి రప్పించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సోమవారం విదేశీ వ్యవహారాల మంత్రిని అభ్యర్థించారు. మత్స్యకారులు వారి కుటుంబాలకు జీవనోపాధిని తరతరాలుగా అందించాయి. పడవలను స్వాధీనం చేసుకోవడం, మత్స్య కారులను తరచుగా అరెస్టు చేయడం వల్ల తీరప్రాంత సమాజాలకు అపారమైన కష్టాలు, బాధలు ఉన్నాయి అని డాక్టర్ జైశంకర్‌కు లేఖలో పేర్కొన్నారు. ఈ సమస్య భారతదేశం, శ్రీలంక మధ్య సంబంధాలలో వివాదాస్పదమైనది, ఎందుకంటే తరువాతి దేశం యొక్క నేవీ సిబ్బంది గతంలో పాక్ జలసంధిలో భారతీయ మత్స్యకారులపై కాల్పులు జరిపారు. శ్రీలంక ప్రాదేశిక జలాల్లోకి అక్రమంగా ప్రవేశించిన అనేక ఆరోపణ సంఘటనలలో వారి పడవలను స్వాధీనం చేసుకున్నారు.



# గిరిజన విద్యపై జగన్ చిన్నచూపు

## IIT, NIT విద్యార్థులకు అందని ప్రోత్సాహం

- గురుకులాల్లో చదివి IIT, NIT లలో సీట్లు తెచ్చుకున్న గిరిజన విద్యార్థులు
- రూ.40,000 చొప్పున ప్రోత్సాహం అందిస్తామన్న జగన్
- 7 నెలలైనా పైసా ఇవ్వలేదు

## ? ఉపకారవేతనాలు, ప్రోత్సహకాలు ఇవ్వకుంటే ఎస్టీ విద్యార్థులు చదివేదెలా జగన్?

### గిరిజన బిడ్డలకు నిధులు ఇవ్వలేరా?

- గురుకులాల నుంచి ఐఐటీ, ఎన్ఐటీలకు 30 మంది
- నెలల తరబడి అందని రూ.40 వేల సాయం

బర్ మూడో తేదీనే విడుదల చేశారు. కానీ 7 నెలలు దాటిపోయినా ఆ నిధులు పిల్లలకు అందలేదు.

**ఆర్థికశాఖ వద్దే పెండింగ్**

ఈ నిధులకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో సర్క్యులర్ ఇచ్చి ఈ ఏడాది మార్చిలో ఆర్థికశాఖకు బిల్లు పెట్టారు. అప్పుడైనా నిధులు విడుదలయ్యాయా అంటే అదీ లేదు. బిల్లు క్లియర్ చేయకుండానే ఆర్థిక సంవత్సరం ముగిసిపోయింది. మళ్లీ ఏప్రిల్‌లో బిల్లును ఆర్థికశాఖకు పంపారు. మూడు నెలలు దాటిపోతున్నా అక్కడే పెండింగ్‌లో ఉంది. ముఖ్యమంత్రి జగన్ చెబుతున్నట్లుగా విద్యకు వైకాపా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తు